File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

Dept. of Information and Public Relations, Hyd. A.P.

ఆహారపరిస్థితిపై గోరే సలహా

బొంబాయి, ఆగస్టు 23

దేశ సరిహద్దులలోగల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని ఆహార సమస్యాపరిష్కారానికి గృహదహనాలు దోపిడీ విచ్ఛిన్నచర్యలు పరిష్కారమార్గంకాదని ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు ఎస్. ఎం. గోరే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఆహారపరిస్థితిపట్ల ప్రతిపక్షాలపాత్ర గూర్చి వీరు పై సలహా ఇచ్చారు. ప్రభుత్వం ఆహారపరిస్థితి మెరుగుపడక లేకపోతున్నందుకు విచారాన్ని వ్యక్తంచేశారు. ఇది ప్రభుత్వ అసమర్థతకు చిహ్నమన్నారు.

గొప్ప తగ్గింపు అమ్మకం

కంచి, ధర్మవరం, కెవారన్, కెంగుటూరు, ఆర్ని, మైసూర్ కథాన్ పట్టుచీరెలు మరియు కాటన్ చీరెలు, కోయంబత్తూరు, వొరయూర్, గుంటూరు, గద్వాల, మధుర, అస్సాం, చందేరి, అన్ని రకముల పట్టుకణుముల పీస్.

15% నుంచి 30% తగ్గింపు సెప్టెంబర్ 15 వరకు మాత్రమే

బెజుగం వెంకయ్య (B. VENKAIAH)

బట్టల వ్యాపారస్తులు, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ ఫోన్: 72848
(Kuchi) రెసిడెన్సీ: 78885

సంపుటి 18 సంచిక 222 | హైద్రాబాదు మంగళవారం 24 ఆగస్టు 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. B 92

కాశ్మీర్‌యుద్ధవిరమణ శ్రేణివెంట 67 మందిపాక్ దుండగులవధ

మూడు విభాగాలలో పాక్ దాడుల త్రిప్పికొట్టివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 23

కాశ్మీర్ యుద్ధ విరమణ శ్రేణి వెంట మూడు విభాగాలలో నిన్నటిదినం మొత్తం 67 మంది సాయుధ పాకిస్తానీలను భారత రక్షణ దళాలు హతమార్చాయి.

వీరిని కలుపుకొని ఆగస్టురుమంది ఇప్పటివరకు 441 మంది పాక్ దుండగులు వధింపబడినారు. కనీసం మరో 400 మంది వధింపబడో లేక గాయపరచబడో మన సైనికులకు పటుబడకుండా ఉంటారని అంచనా.

నిన్న కాశ్మీరులోయలో పేర్కొనదగిన సంఘర్షణలు ఏవీ జరుగలేదు. యుద్ధవిరమణ శ్రేణి వెంట అడపాదడపా కాల్పులు జరుగుతుండటం ప్రతిరోజూ ఉన్నదే మెంధార్ విభాగంలో 800 మంది పాకిస్తాన్ సైనికులు తేలికరకం మెషిన్‌గన్‌లు ఫిరంగులతో మన దౌకాలిపై నిన్న దాడి చేయగా భారత దళాలు తీవ్రంగా కాల్పులు జరిపి వారిదాడిని త్రిప్పి కొట్టాయి. భారీ పక్షాలలో పాక్ సైనికులు తిరోగమించారు. ఒక నాన్ కమిషన్‌డు ఆఫీసర్‌తో సహా 14 మంది పాకు సైనికుల శవాలు తుఘర్ణలో మన సైనికులకు పట్టుబడినవి. పాకిస్తాన్ సైనికులు 88 శవాలను తీసుకొని వెళ్లుతుండగా భారతదళాలు చూచాయి. ఈ పోరాటంలో కనీసం 25 మంది పాక్ సయినికులు గాయపడి ఉంటారని అంచనా.

రాజౌరి విభాగంలో నలుబదిమంది పాకిస్తాన్ దుండగులు ఒక గ్రామానికి నిప్పంటించారు ఈ సమాచారం అందగానే భారతసైనికులు అగ్రామానికి వెళ్ళి గృహదహనాలు దోపిడిచర్యల పాల్పడ్డ పాక్ దుండగుల ఎదుర్కొని 12 మందిని వధించారు. మిగతావారు కాలికిబుద్ధిచెప్పి నలుదిశల పారిపోయారు ఉత్తరవిభాగంలో ఆగస్టు 21 వ తేదీన మన కాపలా సైనికబృందం ఒకటి కొందరు పాక్ దుండగుల ఎదుర్కొన్నది. తుఘర్ణలో ఆరు శవాలను వదలి పాకిస్తానీలు పారిపోయినారు. భారతసైనికులు తేలికరకం మెషిన్‌గన్ ఒక రైఫిల్ కొంతమందు గుండుసామగ్రిని స్వాధీనం చేసుకొన్నారు. గడచిన 24 గంటలలో కాశ్మీరులోయలో వల్గురు పాకిస్థాన్ దాడిదారులు పట్టుకొనబడినారు.

గతరాత్రి కాశ్మీర్‌లోయలో పాకిస్థాన్ దుండగుల రెండు దాడులను భారతసైనికులు త్రిప్పికొట్టారు. ఈ రెండుదాడులలోను పాక్ దుండగులు తేలికరకం మెషిన్‌గన్‌ల దాడారు. ఒకదాడిలో ఒక పాక్ దుండగీడుచంపబడినాడు.



రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళై ఈనెల 22వ తేదీన మంత్రిగా నియమింపబడిన శ్రీఎన్.రెంచుదామావాయుడుతో ప్రమాణస్వీకారం చేయించారు.

నిరక్షరదీక్షలవల్ల విడుదల జరుగదు

రాజ్యసభలో అతివాద కమ్యూనిస్టులగూర్చి శ్రీహాధి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

కేరళలో నిర్బంధితులుగా ఉన్నఅతివాద కమ్యూనిస్టులు నిరక్షరత్వము చేసినంత మాత్రాన వారిని విడుదల చేయవలసిన అవసరములేదని వారిశేషులను మరల సమీక్షించవలసిన అవసరములేదని కేంద్ర హోంశాఖలో మంత్రి శ్రీ లై సుక్ లాల్ హాథీ కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ భూపేష్‌గుప్తకు నేడు రాజ్యసభలో తెలియ జేశారు.

వారికుటుంబ సంరక్షణ అలవెన్సుల విషయము, వారిని కొన్ని షరతుల మీద విడుదల చేయు విషయము, వైద్యసౌకర్యముల విషయం ఇంతకు పూర్వమే పార్లమెంటు సంప్రదింపుల సంఘమునకు నివేదించి వారి అభిప్రాయములను రాష్ట్రమునకు పంపబడినవని, రాష్ట్ర ప్రభుత్వము ఒక్కొక్క కేసును విచారించి తగుచర్య తీసికొంటుందని అయన చెప్పారు.

సనత్‌నగరులో అస్బెస్టాస్ సిమెంటు కర్మాగార యంత్రాల ఉత్పత్తి

విదేశీ ఎగుమతి అవకాశాలపై కంపెనీ ప్రతినిధి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 23

ప్రభుత్వ పారిశ్రామికవేత్తలు, చర్చాసోదరులు నిర్వహిస్తున్న సనత్‌నగరులోని హైద్రాబాదు అసబెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సుసంస్థ ఇపుడు అసబెస్టాస్ సిమెంటు పరికరాలను ఉత్పత్తి చేసే యంత్రాలను ఉత్పత్తిచేస్తున్నది. మన దేశములో ఇట్టి యంత్రాలు తయారుకావటం ఇదే ప్రథమం. సనత్‌నగర్‌లోని కర్మాగారంలోనూ ఢిల్లీ సమీపంలో ఉన్న వల్లభనగర్‌లోని కర్మాగారములోనూ. ఇచ్చట తయారయిన యంత్రాలనే అమర్చారు. దీనివల్ల కోటిరూపాయల మేరకు విదేశీ మారకద్రవ్యం పొదుపైంది. ఈమధ్యనే ఈ యంత్రాలను విదేశాలకు ఎగుమతి చేయటం కూడా ప్రారంభమైంది.

ఈ కంపెనీ అధ్యక్షులు ఆర్ ఎల్. జలాన్ నేడు పత్రికా ప్రతినిధులకు కర్మాగారాన్ని చూపించారు. అసబెస్టాస్ షీట్లు తయారుచేసేయంత్రాలు కావాలని విదేశాల నుండి తమకు అభ్యర్థనలు వస్తున్నట్లు వీరు చెప్పారు. గతసంవత్సరం బెల్జియంలోఉన్న ఆమెరికా కంపెనికి ఒక ఫ్యాక్టరికి కావలసిన యంత్రాలు అమ్ముమని, త్వరలో ఆస్ట్రేలియాకు పట్టాయి చేయమన్నామని జలాన్ చెప్పారు. సింగపూర్, కీన్యా, ఉగాండా, సూడాన్, హాంగకాంగ్, ఆఫ్రికాలోని అనేక దేశాలనుండి ఈ ఫ్యాక్టరీ యంత్రాల విషయాలు తెలుపమని జాబులువస్తున్నట్లు చెప్పారు.

1966లో మనూరు 50 లక్షల ఖరీదయిన యంత్రాలను ఎగుమతిచేయగలమని వచ్చే సంవత్సరానికి ఎగుమతులు రెట్టింపు అవుతాయని శ్రీ జలాన్ అన్నారు.

చర్చాసోదరులు 1956 లో సనత్‌నగరులోని అసబెస్టాస్ సిమెంటు కర్మాగారాన్ని తీసుకుని అభివృద్ధి చేశారు. ఇది ఇపుడు సంవత్సరానికి 1 80,000 టన్నుల సరుకును ఉత్పత్తి చేస్తున్నది.

అసబెస్టాస్ సిమెంటు ఉత్పత్తిలో అధునాతనపద్ధతుల ప్రవేశపెట్టటానికి వీలుగా ఒక పరిశోధనా కేంద్రాన్ని కూడా ఇచ్చట ఏర్పాటుచేశారు వీరు, రాజస్థాన్‌లో లభించే అసబెస్టాస్‌ను వాడకంలోనికి తెచ్చుటకు కృషిజరుగుతున్నది.

ప్రజలు తమబాధ్యతలను నెరవేరిస్తేనే దేశంసురక్షితంగా వుంటుంది

సదాశివపేట్ సభలో ముఖ్యమంత్రి ఉదాటన

సంగారెడ్డి, ఆగస్టు 23

దేశప్రజలు నిజాయితీగా విశ్వాసముతో తమ బాధ్యతలను నెరవేరిస్తే ఏలాంటి శక్తిమంతమైనదేశముకూడా మన పై దురాక్రమణ జరుపడానికి సాహసించదని నిన్న సదాశివపేటలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు.

సదాశివపేటలోని సినిమాహాలులో జరిగిన ఈ సభకు కార్మిక సహకార మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి దేశంలో విషమపరిస్థితి గురించి ప్రస్తావిస్తూ ఈ విషమస్థితి కృత్రిమంగా సృష్టించబడిందని విమర్శించారు రైతులు-వర్తకులు సరాలాభాన్ని, స్వార్థాన్ని దేశప్రేమం త్యజించి నిజాయితీగా ప్రవర్తించాలి. అప్పుడే ఈ కృత్రిమస్థితి తొలగిపోయి వచ్చేలోటు నెలల్లోకూడ భారతదేశానికిమిగిలి అలరారుతూ వుండదని ఆయన అన్నారు.

సరిహద్దులలో అతిసాహసంతో కఠిన పరిస్థితులలోకూడా పోరాడుతున్న మనసైనికులు శత్రువుల్ని వెనక్కి నెట్టివేస్తున్నారు. వారిలో ధైర్యసాహసాలను ఇనుమడింపజేయాలంటే దేశప్రజలు ఉత్తమపౌరులుగా తమబాధ్యతలను నిస్వార్థంగా నెరవేర్చాలని ముఖ్యమంత్రి వక్కాణించారు.

విద్యుచ్ఛక్తి సరఫరాగురించి చెబుతూ 1966 నుండి 2వేల గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఏర్పాటుకోసం ప్రభుత్వం 2 వందలకోట్ల రూపాయలను ఖర్చుపెట్టగలదని చెప్పారు. వర్తమానసంవత్సరంలో ప్రస్తుతం వైద్యుతీకరణ జరిగిన గ్రామాల అవసరాలను తీర్చడానికి 126 లక్షల రూపాయలు ప్రభుత్వము కేటాయించిందనిముఖ్యమంత్రి చెల్లడించారు.

జహీరాబాదులో చక్కెర కర్మాగారాన్ని వెంకొల్పడానికి మెదక్ జిల్లా వాయకులు, ప్రజలు ముందంజవేసి తమవంతు భాగాన్ని ఇవ్వవలసిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యులు శ్రీ రాజా సర్వసిహ ముఖ్యమంత్రితో, కార్మికమంత్రితో స్వాగతము చెప్పారు, సదాశివపేట టవున్ మున్సిపాల్టీ ప్రెసిడెంట్ శ్రీ టి. వెంకటేశం అతిథులకు పౌరసన్మానం సమర్పించారు. శ్రీ వి. బుచ్చయ్య స్వాగతోపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భములో శాసనసభ్యులు శ్రీయుతులు యమ్ జాగారెడ్డి, పి. రామచంద్రారెడ్డి, రాజనర్సింహ, జిల్లా పరిషత్ సభ్యులు పి. జగపతిరావు కలెక్టరు శారదరు అతిథులను సన్మానించారు. శ్రీ ఎం. రాచయ్య వందనసమర్పణ చేశారు

అహార సమస్యపై వాయిదా తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 23

లోకసభలో ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు ఆహార పరిస్థితిని గురించి తెచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నేడు త్రోసివుచ్చుతూ ఈ విషయంపై తాను చర్చకు కొంత సమయం కేటాయించదలుస్తున్నానన్నారు.

ఆహారపు కొరత, దాని పరిస్థితులు, అధిక ధరలు ఎదురవుతున్న తీవ్రతరణంలో ప్రభుత్వం ఆకలి పీడితులపై కాల్పులు కూడా సాగించినందుకు ప్రభుత్వాన్ని తాను అభినందించదలుస్తున్నానని తాగా వాయిదా తీర్మానాల్ని ప్రతిపాదించే అనుమతి ఇవ్వాలిసిందనీ ప్రతి పాదకుల్లో ఒకరగు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (స్వ) అన్నారు.

ఈనేల ప్రాధాన్యమైన అవిశ్వాస తీర్మానపు చర్చ సందర్భంగా అభినందించవచ్చునని స్పీకర్ సూచించారు.

కమ్యూనిస్టు ఐక్యతా కృషి సంఘం

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఐక్యతాకృషి సంఘంఒకటి ఏర్పాటయింది.

నేడిదివిషయాన్ని విలేకరుల గోష్ఠిలో సంఘం కన్వీనర్ శ్రీ కె. గోపాలరావు ప్రకటించారు. అతివాద- మితవాద కమ్యూనిస్టులమధ్య సయోధ్య సాధించడమే ఈ కృషిసంఘం లక్ష్యమని ఆయనతెలిపారు. ఈ ఐక్యతను సయోధ్యను ఆశించే కమ్యూనిస్టుల సమ్మేళనంఒకటి త్వరలో జరుగుతుందనీ అప్పుడు కార్యక్రమం నిర్ధారించబడుతుందనీ శ్రీ గోపాలరావు అన్నారు.

అధ్యాపకుల సాంఘిక ప్రతిపత్తి పెంపుదల

అంతర్జాతీయసంస్థ సిఫార్సులకు ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రపంచ దేశాలన్నింటిలో అధ్యాపకుల ప్రతిపత్తిని పెంపొందించాలని ప్రపంచ కార్మికసంస్థ, ప్రపంచ వైజ్ఞానికసంస్థలు సయుక్తంగాచేసిన ముసాయిదా సిఫార్సులను భారత ప్రభుత్వం స్థూలముగా ఆమోదించింది.

అధ్యాపకుల వృత్తికి సంబంధించిన ప్రతిపత్తి, సాంఘిక, ఆర్థిక ప్రతిపత్తులను, మెరుగుపరచాలనీ, లేకపోతే ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన అధ్యాపకులకొరత తీరదనీ ఆ సిఫార్సులలో పేర్కొన్నారు. ఈ ముసాయిదాసిఫార్సులను పరిశీలించి, అభిప్రాయాలు తెలియజేయడానికిగాను వివిధదేశాల ప్రభుత్వాలకుపంపారు. 1966లో జెనీవాలో జరుగనున్న ప్రతినిధుల సమావేశానికి ఈ సిఫార్సులను సమర్పిస్తారు అధ్యాపకులకు సంబంధించిన అన్ని అంశాలతో ఒక అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించాలనికూడాసిఫార్సు చేశారు.

పారిశ్రామికదేశాలలోనూ, అభివృద్ధిచెందుతున్న దేశాలలోనూ, ఉన్నతప్రమాణాలతోకూడిన విద్యకోసం గిరాకీ ఎక్కువగా వున్నదనీ, విద్యావిస్తృతికృషిలో అధ్యాపకులకు కీలకపాత్రవున్నదనీ, అందువల్ల అధ్యాపకుల ప్రతిపత్తి పెరగాలనీ సూచించబడింది.

అవిశ్వాసతీర్మానంపై తొలిరోజు చర్చ:

శ్రీ శాస్త్రి మంత్రివర్గంపై ఎం.ఆర్ మసానీవిమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రభుత్వాన్ని గుత్తాధికారంగా తీసుకొని దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెసుదేశానికి శాపంగా పరిణమించిందని, దానిఅధికారం సమాప్తం కావాలని స్వతంత్రపార్టీనాయకులు శ్రీ యమ్. ఆర్. మసానీ విమర్శించారు. నేడు లోకసభలో కేంద్రప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ మసానీ పైవిధంగా అన్నారు.

శ్రీ మసానీ ప్రభుత్వాన్ని ఖండిస్తూ ముఖ్యంగా ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ఆర్థికవిధానాలని తీవ్రంగా విమర్శించారు. ఆర్థికమంత్రివిధానాలు మరీ బూటకంగా వున్నాయని ఆయన అన్నారు, ఈలాంటి ఉత్తరకుమార ప్రజ్ఞలు పలికే ఆర్థికమంత్రి ప్రతి ఆరునెలలకు మన దేశ ఆర్థిక విధానాలలో చెలగాటాలాడుతుండడం మనం సహించవలసిందేనా అని ఆయన ప్రశ్నించారు. మొన్న ఆర్థికమంత్రి ఆరునెలలకుగాను సమర్పించిన బడ్జెటును దృష్టిలో పెట్టుకొని మసానీ ఇంకా ఇలా అన్నారు "వార్షికబడ్జెటులాగానే ఈ రెండో బడ్జెటుకూడా ఆర్థిక మాంద్యాన్ని సూచిస్తున్నది. అందులోని పన్నులను హెచ్చించే ప్రతిపాదనలవల్ల ధరలు మరీ పెరిగిపోగలవు. ప్రణాళిక అమలులో కొంతకాలం గడువు తీసుకోవడము అవసరం. ఇప్పుడున్న ప్రణాళికలాంటిదానికేనాలుగోప్రణాళికగా రూపొందించి అమలుచేస్తే దేశము ధ్వంసమైపోతోంది. శ్రీ శాస్త్రి నూతన ప్రభుత్వాన్ని స్థాపించి ఎంతోచేస్తారని భావించి స్వతంత్రపార్టీ ఇంతకాలం వేచిచూచింది. కాని శ్రీ శాస్త్రి ప్రకటించిన విధానాలు ఇంతవరకు అమలు లోకిరాలేదు. ఇక అంతర్జాతీయవిధానాలలో మరం వివిధంగా నిన్నటి మయ్యాయి కాశ్మీర్ పరిస్థితి తెప్పగలదు."

అయితే పాకిస్తాన్, చైనా దేశాల ఉమ్మడిశత్రుత్వాన్ని ఎదుర్కొడానికి తటస్థవిధానం మనల్ని అందరికి దూరం చేసిందని, ప్రస్తుతం ఈ శత్రువులపై ఎదుమ్రెబ్బ తీయాలంటే మిత్రులైన దేశాలను, సానుభూతిపరులను కూడ గట్టుకోవాలని శ్రీ మసానీ అన్నారు.

కాశ్మీర్ పరిస్థితిపట్ల రెండో గుణపాఠం నేర్చుకోవాలి. కమ్యూనిస్టు చైనాకి విరుద్ధముగా భారతదేశం వియత్నాంలో అమెరికాకు సహాయంగా కొంతసైన్యాన్ని పంపడానికి బదులు శ్రీ శాస్త్రిఅమెరికానే విమర్శించడం చైనాకు బలం ఇచ్చింది. పాకిస్తాన్‌ను వెనక్కి నెట్టివేయడాన్ని అవసరమైతే తిరుగుదాడి అరువుతామన్న ప్రధాని ప్రకటనను ప్రభుత్వం గ్రహించి, మిత్రదేశాల సహాయాన్ని పొందాలని ఆయన సూచించారు.

మూడు పంచవర్ష ప్రణాళికల అమలు తర్వాత కూడా ప్రతి వీధిగ్రామస్థుని ప్రతిరోజు పగటిఆదాయం 27 పైసలు కావడం అధికారంలో వున్నవారు ఏలాంటి సోషలిజాన్ని అనుసరిస్తున్నారో తెలుస్తున్నదని శ్రీ మసానీ అన్నారు.

నాలుగో ప్రణాళికలో వ్యవసాయరంగానికి పెద్దమొత్తం కేటాయించామని ప్రభుత్వం ప్రకటించి ప్రజలకళ్ళలో దుమ్మును చల్లుతూ వుందని, అసలు మెనకటి బాటలో పోతేతే నాల్గో ప్రణాళికలో వ్యవసాయానికి అతిక్కువ కేటాయింపు జరిగిందని ఆయన వివరించారు.

ఆతర్వాత కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణుచక్రవర్తి ప్రసంగిస్తూ ప్రభుత్వం ఆర్థిక విధానాలు దేశాన్ని జూదం, లోకి దిగజార్చాయని అన్నారు. సరిహద్దులను కాపాడలేక, ప్రజలకు ఒక పూటభోజనం ఇవ్వలేక, పౌరహక్కులను రక్షించలేక, ప్రభుత్వం విఫలమైనదని ఆమె విమర్శించారు. దేశంలోని ఆహారపరిస్థితి మెరుగుపడాలంటే బ్లాకుమార్కెటీర్లను, అధిక లాభార్జన పరులను అరికట్టాలి. కాని కాంగ్రెసు ప్రభుత్వంలో వారికి తగిన చోటు వుండడంవలే దేశానికి ఈస్థితి దాపురించిందని శ్రీమతి చక్రవర్తి విచారం వ్యక్తపర్చారు.

కర్ణసింగ్ (ఇం) ఈ అవిశ్వాసతీర్మానాన్ని వ్యతిరేకించారు. విదేశాలనుండి తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడం భావ్యంకాదన్నారు. ప్రభుత్వ వ్యవస్థలోగల ముదరొడితనం తొలగించవలసివున్నారు.

నేడు ఈ తీర్మానంపై జరిగినచర్చలో పాల్గొన్నసభ్యులు కాశ్మీర్ పరిణామాలు ఆహార పరిస్థితి అధికారములోఉన్నపార్టీ తన ప్రతిపక్షములపై భారత రక్షణచట్ట నిబంధనల అమలు జరుపుతున్న తీరును విమర్శించారు. కొందరు ప్రభుత్వ ఆర్థికవిధానాలను దుయ్యబట్టారు. శ్రీ శాస్త్రి మంత్రి వర్గం ఏర్పడినతర్వాత గత 14 మాసాలలో ప్రతిపాదించబడిన మూడవ తీర్మానమిది.

ఆనస ఘ నాయకుడు యు. ఎం. త్రివేది ఈ తీర్మానాన్ని బలపరచారు. మూడురోజులపాటు సాగేచర్చలో శ్రీ హనుమంతయ్య, పి.ఆర్. పటేల్, రాధేలాల్ వ్యాస్, ఆర్, కె. ఖాదిల్కర్ ప్రభుత్వ విధానాలను బలపరచారు.

లక్ష్యాన్ని మించి చేతయారీ వస్తువుల ఎగుమతి

చతుర్థ ప్రణాళికా కాలంలో 50 ఉత్పత్తి కేంద్రాల స్థాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

చేతయారీ వస్తువుల ఎగుమతుల విషయంలో 1970-71 వ సంవత్సరానికి నిర్ణయించిన లక్ష్యాన్ని మించి ఎగుమతి చేయబడగలవు. వాటిఉత్పత్తిని పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వము అనేక చర్యలను అమలు జరుపుచున్నది, చతుర్థ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో, అంటే 1970-71లో, 82 కోట్ల రూపాయల విలువగల చేతయారీ సరుకులను వుత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

తొలి ప్రణాళిక ప్రారంభంలో ది. 8 కోట్ల రూపాయల విలువగల చేతయారీ సరుకులు ఎగుమతి అయాయి. 1964-65లో వీటి ఎగుమతి రు.26.8 కోట్లకు పెరిగింది. విదేశాలలో వీటికి ప్రస్తుతం వున్న మార్కెట్లను పటిష్ట చేయడానికి, కొత్త మార్కెట్లను అన్వేషించడానికి ఎగుమతి వ్యాపారుల సంఘాలను నెలకొల్పాలని చేతయారీ సరుకుల ఎగుమతుల పెంపుదల సంఘం సిఫార్సు చేసింది. టోకు డిపోలను తెరవాలని కూడా ఈసంఘం సిఫార్సు చేసింది. కాయార్కులోఇటీవలే ఒక ప్రదర్శన కేంద్రాన్ని నెలకొల్పారు. చతుర్థ ప్రణాళికా కాలములో భారతదేశంలో ఎగుమతిలోసం 50 ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని కూడా సిఫార్సు చేశారు.

ప్రధాని శ్రీశాస్త్రి అమెరికా పర్యటన

లోకసభలో విదేశాంగమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తాను సూచించిన సమయములో భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి అమెరికా పర్యటనకు రావాలనందుకు చింతిస్తూ ఆయనకు వీలైనప్పుడు ఎప్పుడు వచ్చినా మస్వాగతమేనని జాన్సన్ బాసినట్లు విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు లోకసభలో వాస్తవపూర్వక సమాధానమిస్తూ తెలిపారు

ఉభయ దేశాల వీలైనతేదీలను దౌత్యవర్గాల ద్వారా తరువాత నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు.

అక్షరాస్యులకు ఉపకరించే గ్రంథ రచనకు ప్రోత్సాహం

పోటీకి పుస్తకాలు పంపే గడువుతేదీ నవంబరు 15

న్యూఢిల్లీ, ఆగస్టు 23

క్రొత్తగా అక్షరాస్యులయినవారికి ఉపకరించే గ్రంథ రచనకు ప్రోత్సాహం కల్పించేందుకు భారత ప్రభుత్వం పోటా పోటీలు ఏర్పాటు చేసి ఉత్తమమైనవిగా ఎన్నిక అయిన గ్రంథాలకు బహుమతులు ఇస్తున్నది, ఈ సంవత్సరం నిర్వహించేపోటీకి 1965 నవంబరు 15వ తేదీలోగా పుస్తకాలు పంపవలసిందిగా కోరడమైంది.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు వారి తెలుసుకొనవచ్చును.

పంజాబీ సుబా ఆందోళన పరిస్థితి

లోకసభలో ప్రతిపాదన నిలుపుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పంజాబీ సుబా సాధనకుగాను ఆందోళన జరుపుతానని మాస్టర్ తారాసింగ్ శాసించిన పరిణామాలను గురించి ఈవేళ శాసనసభ్యుడు శ్రీ హెచ్. సి. మాధుర్ మరి 8 మంది ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ దృష్టి వారి మీద తెచ్చిన ప్రతిపాదనను లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నిలిపి ఉంచారు.

ఈ పంజాబీ సుబా విషయమై ఇటీవల సంత్ ఫతేసింగ్, ప్రధాని శ్రీ శాస్త్రిని కలిసి మాట్లాడి ఉన్నారు కూడా.

హోం మంత్రి శ్రీ నందా శ్రీ శాస్త్రి-సంత్ ఫతేసింగ్ చర్చలను గురించిన ఒక ప్రకటనను సభలో ప్రతిపాదించి ఇందుకు సంబంధించిన ఇతర ప్రశ్నలన్నింటినీ ప్రస్తుతానికి నిలిపి ఉంచాల్సిందిగా స్పీకర్‌ను కోరారు. ఈ తర్వాత శాంతిఅవెన్షన్ ప్రతిపాదన తేలిపింది. ఈ విషయం ఎప్పుడు చేపట్టబడవచ్చునో తానే స్పీకర్‌కు తెలుపుతానని శ్రీ నందా అన్నారు.

దానిపై స్పీకర్ ఆ ప్రతిపాదనను నిలిపి ఉంచారు.

నగరంలో రిక్షాల సమ్మె

హైదరాబాదు, ఆగస్టు 23

పోలీసుల జులుం ఎక్కువవుతున్నాయనీ, తమ కష్టనష్టాలు తీర్చబడాలనీ కోరుతూ నేడు నగరంలో రిక్షావాలాలంతా సమ్మె చేశారు. రిక్షాడ్రయివర్ల యూనియన్ పిలుపుపై వీరంతా నేడు రిక్షాలు నడుపడం మానివేసి పెద్ద ఊరేగింపు తీశారు.

కాశ్మీరునుమరోవిట్నాం చేయాలని ఎత్తు

శ్రీ వాజ్‌పాయ్ హెచ్చరిక

శ్రీనగర్, ఆగస్టు 23

కాశ్మీరును మరో విట్నాంగా మార్చాలని చైనా, పాకిస్తాన్ లు కుమ్మక్కు అయి కుట్రపన్నినట్లు తోస్తున్నదని ఒకు దిసాల కాశ్మీరు పర్యటన అవతరము పి.ఎస్.పి. నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ నేడు ఇక్కడ విలేకరులతో ముచ్చటిస్తూ అన్నారు కాశ్మీరులో పాకిస్తాన్ చర్యలకు చైనా ప్రోత్సాహం ఉన్నట్లు తోచకపోలేదన్నారు భారత ప్రభుత్వము తొలుతటిసమస్య ఇప్పుడు మరింత అప్రమత్తముగా వ్యవహరించాలని ఆయన కోరారు.

యుద్ధ విరమణరేఖ దాటివెళ్ళి మన దళాలు పాకిస్తాన్ స్థావరాల్ని నాశనము చేయాలి పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పాలనడంలో భిన్నాభిప్రాయాలు లేవని లేవు అని శ్రీ వాజ్‌పాయ్ పేర్కొన్నారు.

పంచాయత్ ఎన్నికల్లో నిర్బంధ ఓటింగ్

ప్రభుత్వం ఆమోదించజాలదని శ్రీ బి ఎస్. మూర్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పంచాయత్ ఎన్నికల్లో ఓటింగ్ మినిర్బంధించాలనీ, ఓటు వేసినవారికి రూపాయిబిరియానీ లేదా నీరు జాతకమిటీ కాలిచిన సిఫార్సును ప్రభుత్వము ఆమోదించజాలదని నేడు రాష్ట్రపతి సభలో సమాజాభివృద్ధిశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి తెలియజేశారు.

నగరంలో సైకిల్ పోటీలు

హైదరాబాదు, ఆగస్టు 28

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక సైకిల్ పోటీలలో జూనియర్ బాలురు 40 కి.లో మీటర్ల పందెము మహబూబు నగరు రోడ్డుమీద పురానాపూల్ వద్ద నిన్న జరుపబడింది. ప్రధాన అతిథి శ్రీ హరీ మోహన్ ప్రసాద్‌చే ఉదయము 6.20 గంటలకు పందెము ప్రారంభింపబడింది.

జూనియర్ బాలుర 40 కి.లో మీటర్ల పందెము ఫలితములు:-

శ్రీ కె. బాబు ప్రథమ బహుమతి (హైదరాబాద్ సైకిల్ క్లబ్ ప్రతినిధి) 40 కి.లో మీటర్లు పోవుటకు పట్టిన కాలము 1గం.ట 21నిమిషములు 21సెకండ్లు, ద్వితీయ బహుమతి పొందిన పోటీదారుడు శ్రీ యస్. రాఘవేందు (సౌత్ ఇండియా సైకిల్ క్లబ్ ప్రతినిధి) తృతీయ బహుమతి పొందిన అభ్యర్థి శ్రీ యం. మల్లారెడ్డి.

సౌర కుటుంబం

అనుకునేదానికంటే పెద్దదట

లెనిన్‌గ్రాడ్, ఆగస్టు 28

సౌర కుటుంబం మనం అనుకునేదానికంటే చాలా పెద్దదని సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞులైన ఆచార్య గ్లెబ్ నెలోవకేన్ అంటున్నాడు. సూర్యుడికి, అతని కుటుంబంలోనున్న ఇతర నక్షత్రాలకి నున్న గురుత్వాకర్షణ శక్తులనూ వాటి పరస్పర ప్రభావాలనూ గురించి ఆయన లెక్కలు కట్టారు.

ఆయన లెక్కల ప్రకారము సౌర కుటుంబం వ్యాపించివున్న ప్రాంతపు వ్యాసం 4కక్షల 80వేల ఖగోళపు యూనిట్లు. (ఒక ఖగోళ యూనిట్ 15కోట్ల కి.లో మీటర్లకు సమానము) సూర్యుడికి అత్యంత ఎక్కువ దూరములో వుండే ప్లూటో తిరిగే కక్ష్య యొక్క వ్యాసం 80ఖగోళపు యూనిట్లుంటుంది.

సౌర కుటుంబంలో, మనము యీ భూమిమీద నుంచి పరిశీలించలేకుండా వున్న ప్రాంతము చాలా వుందని ఆచార్య నెలోవకేన్ అభిప్రాయపడుతున్నారు. సౌర కుటుంబపు సరిహద్దులను తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక పృథ్వీరం కృషిచేస్తోంది.

కలుపు మొక్కలను చంపే కొత్త పరికరం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పంటచేలలో కలుపు మొక్కలను శుభ్రపరిచే దుకు ఉపయోగపడే పరికరం గురించి బిటన్‌లో ప్రయోగాలు జరుగుతున్నవి. ప్రాథమికంగా మార్చిన పెట్రోలియంతాయువు 'ప్రొపేన్'ను ఈ ప్రయోగాలలో ఉపయోగిస్తున్నారు.

పంటచేలలో పెరిగే కలుపు మొక్కలను చంపడానికి మంటను ఉపయోగించే పద్ధతి కొత్తదేమీ కాదు. కాని ఇందుకు ఉపయోగపడే ప్రదేశం తయారుకానందున ఈ పద్ధతి ఇంతవరకూ ఎక్కువగా వాడుకలో రాలేదు. ఎల్.పి.జి గా ప్రచారమవుతున్న పోర్పోగాస్ ఇందుకు ఉపయోగపడుతుందంటున్నారు.

ఎల్.పి.జి ఉపయోగించే పరికరాలను బిటన్‌లోని వివిధ ప్రాంతాలలో ప్రయోగంగా పెద్దపెద్ద క్షేత్రాలలో వాడుతున్నారు. బంగాళాదుంపలూ, బీట్‌దుంపలూ, బటానీలూ, ఉల్లిగడ్డలూ, కాలీఫ్లవర్‌వంటివి పెరుగుతున్న క్షేత్రాలలో ఈపరికరాలను వాడుతున్నారు.

ఈ కొత్త పరికరంలో పుట్టే వేడి బర్నర్‌మీదా, భూమిమీదా ఈపరికరం కదిలే వేగంమీద ఆధారపడి ఉంటుంది.

శ్రీ వెంకటచెట్టి మృతికి శ్రీ బ్రహ్మయ్య సంతాపం

హైదరాబాద్, ఆగస్టు 28

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిఅధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడొక సంతాప ప్రకటనద్వారా శాసనమండలి సభ్యుడు శ్రీ వి. వెంకట చెట్టి నిన్న ద్రోణాచలంలో కేన్సర్ వ్యాధితో మృతిచెందినందుకు తమ సానుభూతిని వ్యక్తంచేశారు. శ్రీ వెంకటచెట్టి ప్రజా విశ్వాసాన్ని ప్రేమ సూచూరగొన్న శాసకులు, వ్యవసాయదారుడు, ఆదర్శ ప్రాయుడయిన మిత్రుడు అని శ్రీ బ్రహ్మయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ వెంకట చెట్టి అనారోగ్యము నుండి కోలుకోవడానికి కొంతకాలముగా తిరుపతిలో ఉంటూవచ్చారు. నిన్నఉదయము ఆయన ద్రోణాచలంలో 60వ యేట మరణించారు. ఆయన 1952 నుండి 55 వరకు మద్రాసు శాసనసభా సభ్యుడు గా కూడా ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడుగా కూడా కొనాళ్ళు ఉన్నారు.

శాంద్ర విశ్వావసు సం॥
శ్రావణ కృష్ణ ద్వాదశి ఉ 11-15
పునర్వసు ప 2-15
రాత్రి 9-20 మొ॥ 10-45వరకు
[శాలివాహనశకము: 2-6-1887]
24-8-1965 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 ఆగస్టు 1965మంగళవారం

పెకింగ్ భక్తుల రహస్యకార్యకలాపాలు

—o—

పెకింగ్ భక్తుల రహస్య కార్యక్రమాలను గూర్చి రెండు రోజుల క్రిందట శాసనమండలిలో ముఖ్యమంత్రి వెల్లడించిన విషయాలను దేశభక్తులందరును జాగ్రత్తగా గమనించవలసియున్నది. సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానముగా పెకింగ్ భక్తుల కార్యకలాపాలను గూర్చి ముఖ్యమంత్రి వెల్లడించిన విషయాలను గమనించినప్పుడు మన రాష్ట్రములోను, దేశములోని అన్ని ప్రాంతాలయందును దేశద్రోహుల విధ్వంసక చర్యలు, రహస్య కార్యక్రమాలు యింకను నిరాటంకముగా కొనసాగుచున్నవను అభిప్రాయము యేర్పడగలదు. రహస్యమైన జీవితం గడుపుచు అవసరమైనప్పుడు ప్రభుత్వంతో పోరాటము జరుపడానికి సిద్ధముగా నుండవలసినదని తమ పార్టీ రహస్య సమావేశాలలో అతివాద కమ్యూనిస్టులు తమ సభ్యులకు హెచ్చరికలు చేసిన ఉదంతాలు ప్రభుత్వానికి తెలిసినవని శాసనమండలిలో ముఖ్యమంత్రి వెల్లడించినారు. రహస్యమైన జీవితము గడుపుచు రహస్యమైన పద్ధతుల ద్వారా ప్రభుత్వముతో పోరాటము జరుపడ మనగా విధ్వంసక చర్యలకు దిగడమన్నమాట. అక్రమాలకు, విధ్వంసక చర్యలకు, ప్రజాస్వామికమైన ప్రభుత్వముతో పోరాటము జరుపడానికి అతివాద కమ్యూనిస్టులు తమ పార్టీ సభ్యులను ప్రోత్సహించడము చాలా తీవ్రమైన విషయము.

ఇందుకు సంబంధించిన సమాచారమును, ప్రభుత్వానికి తెలియవచ్చిన ఉదంతాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూలంకషముగా పరిశీలించవలసియుండును. తమ విధ్వంసక చర్యలను, రహస్య కార్యక్రమాలను ప్రారంభించడానికి గాను తమకు పలుకుబడి ఉన్న ప్రాంతాలలో గ్రామ, తాలూకా, జిల్లా స్థాయిలలో అతివాద కమ్యూనిస్టులు రహస్య కమిటీలను నెలకొల్పినట్లు, అతివాద కమ్యూనిస్టు పార్టీ చేయదలచిన తిరుగుబాటుకు యీ రహస్య కమిటీలు సాంకేతిక ఆధారాలుగా ఉపయోగపడనున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానముగా శాసనమండలిలో ముఖ్యమంత్రి తెలిపిన విషయాలవలన స్పష్టమగుచున్నది. ఇటీవల మన రాష్ట్రములో జరిగిన రెండు మూడు సంఘటనలు పైఅభిప్రాయానికి మరింత బలాన్ని కలిగించుచున్నవి. వరంగల్లు జిల్లాలోని ధర్మసాగరం గ్రామంలో అతివాద కమ్యూనిస్టులు మందుగుండు సామగ్రిని తయారు చేయుచున్నట్లు ఒక వార్త ప్రకటితమైనది; యీ వార్త ప్రకటితమైన కొద్ది రోజులకే అదే ప్రాంతంలోని మరొక గ్రామంలో అతివాద కమ్యూనిస్టులు పెద్ద యెత్తున దాడిచేసి పోలీసుల రైఫిళ్ళను దొంగిలించినారని మరొక వార్త ప్రకటితమైనది.

ఒక దాని తరువాత మరొకటిగా జరిగిన యీ సంఘటనలను జాగ్రత్తగా పరిశీలించిన వారికి అతివాద కమ్యూనిస్టుల రహస్య కార్యకలాపాలను గూర్చి యెంతమాత్రం సందేహం కలుగదు. ఎక్కడ యే రూపానయే అలజడి జరిగినా దానిని తమ రాజకీయ ప్రయోజనాల కొరకు రెచ్చగొట్టడానికి అతివాద కమ్యూనిస్టులు గట్టిగా ప్రయత్నించుచున్నారు; యితర దేశంలోని అనేక ప్రాంతాలయందు అతివాద కమ్యూనిస్టులు యీ ప్రయత్నాలు ప్రజల దృష్టికి వచ్చినవి. ఒక్క మన రాష్ట్రములోనేగాక దేశములోని అన్ని ప్రాంతాలయందును అతివాద కమ్యూనిస్టులు రహస్యముగా విధ్వంసక కార్యక్రమాలకు కుట్రలు పన్నుచున్నారు. ఈ కుట్రలను సకాలములో గుర్తించి మొగ్గలోనే త్రుంచివేయడము, ప్రజాభద్రత దృష్ట్యా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సత్వర బాధ్యత, ప్రజాస్వామిక వ్యవస్థ మీద దాడిని, రహస్య కార్యక్రమాలను, విధ్వంసక చర్యలను భారత ప్రజలు యెంతమాత్రము సహించలేరు; అందువలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశద్రోహులను అణచడములో పటిష్ఠమైన వైఖరిని అవలంబించగలవని ఆశించుచున్నాము.

ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలకు కాశ్మీరు ఘటనల నివేదన

కొత్తఢిల్లీ, ఆగస్టు 28

కాశ్మీరులోని ప్రస్తుత పరిస్థితులను అన్ని దేశాల ప్రభుత్వాలకు తెలియచేసినట్లు తెలుపుతూ, భారత ప్రభుత్వ ప్రతినిధి, దుర్రాక్రమణ పరిస్థితులను పాకిస్తాన్‌చే ఈ ప్రభుత్వాలు విరమింపచేస్తాయన్న విశ్వాసము లేదనీ, కాశ్మీరులో పాకిస్తాన్ జోక్యపు వివరాలను ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలన్నీ తెలుసుకోవాలని తాము కాంక్షిస్తున్నట్లు ఈ ప్రతినిధి చెప్పారు. కాశ్మీరులో పన్నున్న పరిస్థితిని అన్ని రాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి నివేదిస్తున్నట్లు వీరు చెప్పారు.

బాబానగర్ వాగు మరలింపునకు సూచన

మహబూబ్‌నగరు నీటి పథకం నిమిత్తం: ఆర్థిక మంత్రికి పౌరసన్మానం

మహబూబునగర్, ఆగస్టు 28

రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి 18 వ తేదీ సాయంత్రము ఇక్కడకు రాగా ఆయనకు ఘన స్వాగతమివ్వబడింది. నూతనముగానిర్మింపబడిన మెట్టుగడ్డ నీటి పథక కేంద్రాన్ని డా॥ చెన్నారెడ్డి దర్శించి అచ్చటనిశాల ఉద్యానవనము నిర్మించుటకై వెంటనే స్థలాన్ని తీసుకోవాలనిపనిచేశారు.

ఇటీవల ప్రారంభింపబడిన అర్బన్ అండ్ పైన్సు కాలేజిని కూడా మంత్రి దర్శించారు. అచ్చటి నుండి పురపాలక సంఘం ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. శ్రీ పత్తూరు రంగయ్య సన్మానపత్రము సమర్పించారు. శ్రీ హయగ్రీవాచారి ప్రభుత్వ సహాయ సహకారాలనాశిస్తూ ప్రసంగించారు.

శ్రీ తిమ్మాజీరావు మహబూబు నగర్ నీటి పథకం ద్వారా ప్రతి దినం 9 లక్షల గ్యాలనుల నీరు అవసరమని అన్నారు, ఇందులకు జాలనగరు నుండి ప్రవహించువాగును మరలించినచో నీటి కొరత నివారణ అవుతుందని సూచించారు. తదనంతరము బుర్రకథ కార్యక్రమము జరిగింది.

దక్షిణ వీట్నాంకు ఫార్మోజా, దక్షిణ కొరియాల సేనలు

సైగాన్, ఆగస్టు 28

జాతీయ చైనా అధ్యక్షుడు ఛాంగ్‌కైషేక్ వీట్నాం యుద్ధంలో వీట్‌కాంగ్ గెరిల్లాలతో పోరాడుడానికి తమ సేనల్ని పంపిస్తానని వ్యక్తిగతమైన హామీ ఇచ్చినట్లు ప్రకటించబడింది. దక్షిణ వీట్నాం ప్రధాని పర్మార్షల్ న్యూయెన్ కావ్‌కీ ఫార్మోజా పర్యటన అనంతరం తిరిగి ఈ విషయం వెల్లడించాడు. జనరల్ కావ్‌కీ థాయిలాండ్ కూడా వెళ్ళి వచ్చాడు.

ఛాంగ్‌కైషేక్ తన సేనల్ని పంపడానికి ఒప్పుకున్నట్లు కావ్‌కీ ప్రకటించగా అమెరికా వర్గాల వారు మౌనం పాటించారు. ఫార్మోజా సేనలు వీట్నాం యుద్ధ రంగంలో ప్రవేశిస్తే అది సాటుగా చైనా వారు వీట్‌కాంగ్ వారికి తమ సహాయాన్ని పెంచే అవకాశాలుండవచ్చునని ఈ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఫార్మోజా సేనలు దక్షిణ వీట్నాం సహాయానికి పంపబడే విషయాన్ని బహిరంగంగా అమెరికా ఖండించదలుచుకోలేదట.

ఇంకా దక్షిణ వీట్నాం ప్రభుత్వం ఫార్మోజా నుండి సేనలు పంపాల్సిందిగాలాంఛనప్రాయమైన అభ్యర్థనమీ కాలించలేదు.

దక్షిణకొరియా ప్రభుత్వం కూడా దక్షిణ వీట్నాం సహాయార్థం 15 వేల మంది సైనికుల్ని పంపడానికి సంసిద్ధతను ప్రకటించింది. ఇందుకు వీట్‌కాంగ్ వర్గాలు తమ నిరసన తెలియజేస్తూ ప్రకటన చేశాయి.

--×

భారత ప్రభుత్వ వీట్నాం విధానంలో మార్పు లేదు

లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

కాను మాస్కోకు వెళ్ళివచ్చి అవిమ్మట యుగోస్లావియా రాజధాని బెల్‌గ్రేడ్‌కు పోయివచ్చిన మధ్యకాలములో వీట్నాం సమస్యపట్ల భారత ప్రభుత్వం విధానంలో ఎలాంటిమార్పూ రాలేదని భారత ప్రభుత్వ వీట్నాం విధానము యథాతథంగానే ఉన్నదనీ నేడు లోకసభలో ప్రధాని శ్రీ శాస్త్రి తెలిపారు. అయితే కాసూ పెసిడెంటితో మాట్లాడుకున్నప్పుడు వీట్నాం సమస్యకు తెలిసిన పరిష్కారాలేవో కొంచెమేనా మూడే కాళ్ళనే పద్ధతి అధికమయి పోతున్నందున అసలే వాతావరణము కాగుండనప్పుడు పరిష్కారానికి ఒక అంశాన్ని గురించి ఒత్తిడిపరచడం ప్రయోజనకరంకాదని కూడా ఉభయులమూ అనుకున్నామని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

శ్రీ దినేశ్‌సింగ్ మాట్లాడుతూ ప్రధాని మాస్కో పర్యటన తర్వాత, బెల్‌గ్రేడ్ పర్యటన తర్వాత వెల్లడిన ప్రకటనలలో వ్యత్యాసాలే మీ కేవన్నారు.

ఈ రెండు పర్యటనలవల్ల వీట్నాం పట్ల భారత విధానంలో ఔద్ధత్యము తగ్గిందాఅని శ్రీ హేంబారువా ప్రశ్నించినమీదట నేడు లోకసభలో ఈ వివరణలు జరిగాయి.

కాశ్మీర్‌లోపాకిస్తాన్ అనుసరిస్తున్న యుద్ధ విధానం వీట్నాంలో చైనా అనుసరిస్తున్న విధానాన్ని పూర్తిగా పోలిఉన్నదని శ్రీ కామత్ అనుబంధ ప్రశ్నకు ప్రధాని శ్రీ శాస్త్రి జవాబిచ్చారు.

కలకత్తాలో కాల్పులు

6 గురికి గాయాలు. 7 గురి అరెస్టు

కలకత్తా, ఆగస్టు 28

కలకత్తా దక్షిణ భాగంలో వేహాలా అనుచోట గత రాత్రి పోలీసులపై దాడి జరిపిన ఉద్రిక్త జన సమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరుపగా ఆరుగురు గాయపడ్డారు. ఈ సంఘర్షణలో ఇరువురు సబ్‌ఇన్స్‌పెక్టర్లకు కూడా గాయాలు తగిలాయి.

పోలీసులు 7గురిని అరెస్టు చేశారు. వేహాలాలో ఇరు వర్గాల వారు కొట్లాడుతోగా ఒక వర్గం ముఖ్యుని పోలీసులు నిర్బంధించి కొంపోతున్నప్పుడా తనని విడిపించడానికి జనం పోలీసులపై దాడి చేసింది.

విమాన యానంలో మరొక కొత్త రికార్డు

మాస్కో, ఆగస్టు 28

రోదసీ వీరుడు వాలెంటీనా తెరెస్కోవా భార్య అయిన సోవియట్ పైలట్ మరీనా పోపోవిచ్ సగటున గంటకు 787 28 కి.లో మీటర్ల వేగంతో వలయాకారంలో 2,000 కి.లో మీటర్ల దూరం రెండు టర్బోజెట్ ఇంజన్ల "ఆర్.వి." విమానములో పయనించడము ద్వారా మరొక కొత్త ప్రపంచ రికార్డును స్థాపించింది.

ఎత్తైజు వేలంవల్ల రు. 22 లక్షల ఆదాయం

మెదక్ జిల్లాలో

సంగారెడ్డి, 28

మెదకుజిల్లా సంగారెడ్డి మెదక్, సిద్దిపేటలలో జరిగిన ఎత్తైజువేలముల వల్ల ఇరవై రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. ఈ వేలములు జిల్లాకలెక్టరు ఖాదరీ అలీఖాన్ పర్యవేక్షణలో జరిగాయి.

గత సంవత్సరము ఈవేలములవల్ల ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే వచ్చింది.

అభివృద్ధి ఋణసేకరణ

మెదకుజిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ఋణం క్రింద పది లక్షల రూపాయలు వసూలు చేయవలసి వుండగా, నేటికి ఏడులక్షలు వసూలైనవి. మిగిలిన మొత్తము కూడా త్వరలో వసూలు కాగలదని భావింపబడుతున్నది.

కార్పొరేషన్ సరసధరల ఆసుపత్రి

రాంగోపాల్‌పేటలో మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 28

కార్మిక సమాచార శాఖా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు హైదరాబాదులోని సల్లగుట్టవద్ద (రామగోపాల్‌పేట నియోజకవర్గము) న్యాయ సమ్మతమైన ధరలకు ఔషధము అమ్మకముచేయు ఒక ఆస్పత్రికి, పాల సరఫరా కేంద్రమునకు ప్రారంభోత్సవము చేశారు. పురపాలక సంఘ మేయరు శ్రీ యం. ఆర్. శ్యాంరావు అధ్యక్షత వహించారు.

ఈ ఆస్పత్రి భవనమునకు 1934 సంవత్సరంలో శ్రీ గురుమూర్తి శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణమునకు 15800 రూపాయలు ఖర్చయినది.

డిప్యూటీ మేయరు శ్రీ వై. వెంకయ్య మంత్రిని ఆహ్వానించారు. ఈ నియోజకవర్గం ప్రజలు నీటి సరఫరా పాలక అభ్యర్థిచేయుటందగా దానికి 49 000 రూపాయలు మంజూరు చేయించి పని పూర్తి చేయించామనీ ఆయన అన్నారు.

ఇప్పుడీ ఆసుపత్రిలో సేవమాత్రము ఉచితముగా చేయబడునని కాని ముందులకు న్యాయసమ్మతమైన ధరల నిచ్చు కోవలసినవీ చెప్పారు. కార్పొరేషను వారు ఏర్పాటు చేసిన ఇట్టి ఆస్పత్రులలో ఇది కొమ్మిదవదనికూడా ఆయన పెల్లడి చేశారు.

మంత్రి శ్రీ బి.వి.గురుమూర్తిమాట్లాడుతూ ఈ నియోజకవర్గము ఒక్కదానికి రెండు ఆస్పత్రులుఇచ్చాయనీ, రోడ్లన్నీ చక్కచేయబడినవనీ ఇక గాయదిన్‌బాగులో ఉండు మురికి పేటను కూడా నిర్మూలించి అందు వ్యాధులను విస్తరింపకుండా ఉండుటకు తగుచర్యలు తీసికోబడునని చెప్పారు.

ఆహార పదార్థములను, ఔషధములను కల్తీ చేయడాన్ని ఆయన తీవ్రముగా విమర్శించారు, ప్రజలు ఇట్టి కల్తీ పదార్థముల అమ్మకమునకుఒప్పుకోవడము వారిదే తప్పు అని ఆయన అన్నారు. కల్తీచేయువారిని తీవ్రంగా శిక్షించవలెను. ఇట్టి వారు దేశద్రోహులన్నారు.

ప్రజలవద్ద నుండి కార్పొరేషను వారు వసూలుచేయు పన్నులతో వారికి కావలసిన సౌకర్యములు చేకూర్చవలెనని శ్రీ గురుమూర్తి సూచించారు.

మురికిపేటలను గూర్చి మాట్లాడుతూ పాతమురికిపేటలను నిర్మూలిస్తూఉంటే కొత్త మురికిపేటలు పైకి వస్తున్నాయని. కాబట్టి వీటిని పూర్తిగా నిర్మూలించుటకు గట్టి చర్యలేమీ కొనెదరని మంత్రి వ్యక్తపరిచారు.

కార్పొరేషన్ స్థాయీ సంఘము అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్ ప్రసాద్ పైస్కాల్ వందన సమర్పణ చేశారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్ష తేదీల్లో మార్పు

హైదరాబాదు, ఆగస్టు 28

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలు సెప్టెంబరు 12, 13, 14 తేదీలలో జరుగునని యిదివరలో ప్రకటించబడింది. కాని ఆ తేదీలలోనే యూనివర్సిటీ పరీక్షలు, హిందీ పరీక్షలు, మొదలైనవి జరుగనున్నందున అభ్యర్థులకు ఇబ్బంది కలుగరాదన్న ఉద్దేశముతో ఈ తేదీలను సెప్టెంబరు 26, 27, 28 అని, సోమ, మంగళ వారములకు మార్చబడినట్లు తెలియబడుతున్నది.

విశారద పరీక్షలు హైదరాబాదు, వరంగలు, విజయవాడ, బాపట్ల, తిరుపతి, విశాఖపట్నం, భీమవరం, కర్నూలు, హోసూరు కేంద్రాలలో జరుగగలవు.

స్వీయరక్షణకాదు తిరుగు దాడికే పూనుకొంటాం

పాకిస్తాన్‌కు భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హెచ్చరిక

న్యూయార్క్, ఆగస్టు 28

పాకిస్తాన్ తన దురాక్రమణను ఇలాగే కొనసాగిస్తే, భారత దేశం స్వీయ రక్షణకు పరిమితమైన ఉండకుండా తిరుగు దాడికి కూడా పూనుకొంటుందని భారత ప్రధాని శ్రీలాల్ బహదూర్ శాస్త్రి చెప్పినట్లు న్యూయార్క్ టైమ్సు నిన్న ప్రకటించింది. ప్రధాని తమ ఢిల్లీ విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని చెప్పినట్లు ఆ పత్రిక వ్రాసింది.

"పాకిస్తాన్ ఇలాగే భారత భూభాగంలోనికి చొచ్చుక వచ్చుట, వారిని మేము తరిమివేయుట ఇక ఎంతో కాలం జరుగదు; ఇది ఇలాగే కొనసాగితే, పోరు పాకిస్తాన్ భూభాగంలోనే జరుగక తప్పదు;పరిస్థితులే కోరుకొనవలసింది పాకిస్తాన్" అని ప్రధాని స్పష్టం చేశారు.

పాకిస్తాన్ సుమారుగా మూడు-నాలుగు వేల మంది దురాక్రమణదారుల్ని కాశ్మీరులోనికి పంపిందని, కచ్చి ఒప్పందం తర్వాత ఇది జరగటం చాలా తీవ్రమైన విషయమని శ్రీ శాస్త్రి అన్నట్లు ఈ పత్రిక ప్రకటించింది.

ఈ దాడి చేయుటలో పాకిస్తాన్ ఉద్దేశ్యం ఏమిటో వివరిస్తూ శ్రీ శాస్త్రి, దీన్ని భారత దేశంలో జరుగుతున్న "విప్లవం గా" చిత్రించి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్నిమార్చుటకు తన విధానాలకు భారతదేశముచే సమర్థింపజేయించాలని వారి ఉద్దేశ్యము కావచ్చున్నారు. కశ్మీర్ సమస్యపై, కాశ్మీరుసమస్యను మధ్యవర్తి పరిష్కారానికి వదలేట్లుచేయాలని పాకిస్తాన్ ప్రయత్నం అని భారత ప్రధాని అన్నారు. గెరిల్లాయుద్ధము సాగించి, కాశ్మీరును ఆక్రమించటము వారి ఉద్దేశ్యము కావచ్చునన్నారు.

సాదిక్ సూచన

కాశ్మీరులో కాల్పులవిరమణరేఖను భారతదేశ రక్షణకు భద్రతకు తగినట్లు పునర్వ్యవస్థీకరణ చేయటం అవసరమని కాశ్మీరు ప్రధాని శ్రీ సాదిక్ నిన్న శ్రీనగరులో ప్రకటించారు. కాశ్మీరు పౌరరక్షణసమితి సమావేశంలో ప్రసంగిస్తూ వీరీవిషయాన్ని ప్రకటించారు.

ఈసమస్య సంప్రదింపుల వల్ల పరిష్కారము కాదని పాకిస్తాన్‌కు బలము కాగ్యతంగా అణచే మార్గం ఆలోచించాలని సాదిక్ అన్నారు.

ఇంతవరకూ మన రక్షణదళాలు సీయరక్షణ దశలోనే ఉన్నాయి. త్వరలో వారు పురోగమించి దాడి చేయగల స్థితికి వస్తారని అపుడు పాకిస్తాన్ దుడగీలు సంపూర్తిగా సంహరించబడతారని కాశ్మీర్ ముఖ్యమంత్రి అన్నారు.

మనశత్రువు దుర్మార్గుడు; ఎంతటి క్రౌర్యానికయినా వెనుదీయడు; అందుచేత మనమంతా ఐక్యతతో సంఘటితపడి వారి ఆటను కట్టించాలని కాశ్మీరు ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు.

పాకిస్తాన్ సవాలును కాశ్మీరు ప్రజలు ఎదుర్కొన్నతీరు జాతీయగౌరవానికీ, దేశ సర్వము సహోధికారక రక్షణకూ అనువుగా ఉన్నదన్నారు.

ఢిల్లీబహిరంగసభ

ఢిల్లీలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కాశ్మీరు ముఖ్యమంత్రి, మన మంతా ఐక్యమత్యముతో సమీకృతమైతే, అది మన జవాన్లకు ఉత్సాహకారకమవుతుందనీ వారు కృతనిశ్చయముతో శత్రువును నిర్మూలముగా పరిమార్చుతారనీ అన్నారు.

కాశ్మీరు సమస్య మత సంబంధమైనది కాదని, అది దేశ సర్వము సహోధికారానికి సంబంధించినదని, పెట్రోలియము శాఖ మంత్రి డా॥ హుమాయూన్ కబీర్ అన్నారు. పాకిస్తాన్ చర్యలు ద్వేషభావముతో కూడినవనీ, భారత దేశముతో మైత్రి నెరపడలచితే జానీ మార్గాన్ని విడనాడాలని కూడా వీరు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ ఉపమంత్రి పానబాక్ ఖాన్, ఢిల్లీ శాంతిగెను అధ్యక్షులు ముస్తాక్ అహమద్ శ్రీమతి అరుణా అసఫలీ కూడా సభలో ప్రసంగించారు.

ఐక్యరాజ్యసమితి పరిశీలకులతో జనరల్ చౌదరీ

భారత రక్షణ దళాల అధిపతి జనరల్ చౌదరి, నిన్న శ్రీనగరులో ఐక్యరాజ్యసమితి పరిశీలకులు జనరల్ నిమ్మోను కలుసుకున్నారు.

పాకిస్తానీ సైనికులు, ఇతర పాకిస్తానీపౌరులు తరచూ కాశ్మీర్ కాల్పుల రేఖను ఉల్లంఘిస్తున్న విషయాన్ని జనరల్ నిమ్మోకు వివరించినట్లు తెలియవస్తున్నది. ఇంతకుపూర్వము కూడా జనరల్ చౌదరి ఈవిషయాన్ని జనరల్ నిమ్మో దృష్టికి తీసుకవచ్చారు. భారత భూభాగంలోనికి చొచ్చుకవచ్చిన పాకిస్తానీ దుండగులను భారత రక్షణ దళాలు వధించేయకుండా చేయుటకు పాకిస్తాన్ సైనికదళాలు కాల్పుల విరమణరేఖమీదుగా ఫిరంగులు కాల్చుతున్నట్లు కూడా జనరల్ చౌదరి చెప్పారు.

ఉద్యోగుల సెలవుల ఉపసంహరణ

కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సెలవులను తద్దుబాటు చేసే హక్కుకలిగి వెంటనే కార్యాలయాలకుహాజరుకావలసినదిగా అమ్ము డివిజనల్ కమిషనర్ నిన్న ప్రకటించారు. ఇలా పనిలో చేరని వారిని ఉద్యోగాలనుండి తొలగిస్తామని కూడా ప్రకటించారు.

ముస్లిం జనాభా అత్యధికంగాఉన్న దోడాజిల్లా ప్రజలు పాకిస్తానీ దండయాత్రికులను ఓడిస్తామని ప్రతిజ్ఞ బూనారు. కాశ్మీర్ శాంతిభద్రతలను, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నంచేసే పాకిస్తాన్ పన్నాగాలను తమ్ముచేస్తామని వారు తీర్మానించారు.

ప్రధానితో సోవియటు ఉప ప్రధాని సమాలోచనలు

సోవియటు ఉపప్రధాని కె.టి. మజురోవ్ నాయకత్వంవచ్చిన సోవియట్ ప్రతినిధివర్గం, భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దూర్‌శాస్త్రితో 90 నిమిషాలకాలం మంతనాలుచేశారు.

కార్మిక పరిస్థితులను భారతప్రధాని ప్రతినిధి వర్గానికి వివరించినట్లు వారు విషయాన్ని చక్కగా అవగతం చేసుకొన్నట్లుతెలుస్తున్నది. వీరు పాకిస్తాన్ సంఘటనల యెడల ఆందోళనను కూడా వ్యక్తంచేశారని చెప్పబడుతున్నది.

ఇంతకుపూర్వం ప్రతినిధివర్గ నాయకుడు మజురోవ్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొని 45 నిముషాలపాటు సంభాషణలు జరిపారు.

రెండు గంటలపాటు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో సమాలోచనలుజేశారు. సోవియటు ఉపప్రధాని కాశ్మీర్ విజాదాలపై సోవియటు ప్రభుత్వ విధానాన్ని పునర్ఉద్ఘాటన చేసినట్లు తెలుస్తున్నది.

మజురోవ్ భారత ప్రధానితో సంప్రదింపులు జరిపినపుడు, మజురోవ్ సోవియటు ఉపప్రధాని మికోయన్, భారత దేశంలోని సోవియటురాయబారి రోడియోనోవ్‌లు, భారత ప్రభుత్వ ప్రధాన విదేశాంగమంత్రి శ్రీస్వరణ్‌సింగ్, శ్రీ సి యస్. ఝా కూడా ఉన్నారు. ఈ సమావేశంలో పలువిషయాలు ప్రస్తావనకువచ్చాయి. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి.

నవాస్ పాషా మృతి

కైరో, ఆగస్టు 28

తజిప్పుతో 1928 నుండి 1952 జూలై విప్లవం వరకూ ఏడుసార్లు ప్రధాని పదవి నిర్వహించిన ముస్తాఫా ఎల్ నహాస్ (నహాస్ పాషా) ఈ దేశ రాజధాని అలెగ్జాండ్రియాలో చనిపోయాడు. ఆయన వయస్సు 89.

వర్ధిష్ణు రచయితల సమాఖ్య స్థాపన

మద్రాసు, ఆగస్టు 28

ఆగస్టు 15వ మద్రాసులో కొందరు తెలుగు యువ రచయితలు సమావేశమై, "వర్ధిష్ణు రచయితల సమాఖ్య" అనే సంస్థను ప్రారంభించారు. ఔత్సాహిక రచయితలకు తగిన ప్రోత్సాహం కలిగించడము ఈసమాఖ్య ముఖ్యోద్దేశము. గ్రంథాలయ స్థాపన, అవసరమైనప్పుడు ప్రఖ్యాత రచయితల సాహచర్యం నించి గోష్ఠులనడపడం, సభ్యుల రచనా సంపుటులను ప్రచురించడము ప్రధాన కార్యక్రమం.

ఈసమాఖ్యకు దిగువ పేర్కొన్న కార్యవర్గం ఎన్నికైంది.

అధ్యక్షుడు:- మైత్రి శ్రీ, కార్యదర్శ

దేశంలో రిసెర్చి లేబరేటరీల పరిస్థితులు

డా॥ భాషా కమిటీ నివేదిక అంశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

దేశంలోని వివిధ పరిశోధనా లేబరేటరీల్లో ఇతోధికంగా కృషిచేసేందుకు అనువైన స్వేచ్ఛలేదని పైగానిపుణులు సభ్యతక్కువగా ఉన్నదని నిధులు కూడా సరిగాలేవని 1963 లో ఏర్పాటైన పరిశీలనా సంఘం తనవివేదికలో పేర్కొన్నది.

స్థానిక నెహ్రూ ఈ పరిశీలనా సంఘాన్ని నియమించారు. దేశసహజ వనరుల్ని ప్రయోజనానికి తెచ్చేందుకు రిసెర్చి లేబరేటరీలు ఉపయోగించుకోవడగా విధానాల్ని సూచించడానికి ఈ కమిటీ వేయబడింది. ఈ కమిటీ అధ్యక్షుడు డా॥ హెచ్. జె. భాభా. శ్రీయుతులు ఎస్ ఎస్. భేరా డా॥ డి. ఎస్. కొఠారి, డా॥ ఎస్. హెచ్. జహీర్, డా॥ మూర్తిభగవంతం ఇందులో సభ్యులు.

శ్రీ పప్పు లక్ష్మణ శాస్త్రి ధారణా విద్యా ప్రదర్శనం

హైదరాబాద్, ఆగస్టు 23

ఏక సంథాగ్రాహి అగు శ్రీ పప్పు లక్ష్మణశాస్త్రి (మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా) ఆగస్టు 15 వ గాంధీభవనంలో తమవిద్యను ప్రదర్శించి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని, ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారిని ఇతర ముఖ్యుల్ని ఆనందింప జేశారు. భిన్న భిన్న నాయకుల ప్రసంగాల నాయనా వినిపించారు. ఆంగ్ల, హిందీభాషలా యనకు రాకపోయినా ఆ ప్రసంగాల్ని కూడా ఆయన ధారణాశక్తితో వినిపించారు.

జెడ్డాకు నాసర్ చేరిక

కైరో, ఆగస్టు 23

ఐక్యఅరబ్ రిపబ్లికు అధ్యక్షుడు నాసర్ నిన్న జెడ్డా చేరాడు. యెమన్ రాజు ఫయిజల్ ఆయనకు స్వాగతమిచ్చాడు.



హైదరాబాద్-ఎ

బుధవారం ఆగస్టు 25

4^5.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా, 7-15 లలిత సంగీతం అర్. కనకవల్లి, 7-30 తె॥ఆర్. సుబ్రహ్మణ్యం 7-45 తె॥ఎమ్. బేగ్; తుమీ 8-00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 వి. బి. నీలారాయ్; వీణ.

11-45 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ),

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00మహిళాసమాజం, 1-30 విరామ సంగీతం, 1-35 ఈమాసపుపాట, 1-40 చిత్రపథ్ సే, 1-50 తె॥వా, 2-00 కన్నడ లోకులకు, 2-10 ఉ॥వా, 2-20 రసూల్ బాయ్,

సా॥5-30 స్థానికప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-00 పద్యపఠనం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం,6-30వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా. 7-15 విశేషాలు, ధరలు. వాతావరణం. 7-30 చిత్రసీమ, 7-45 కాలచక్రం ప్రసంగం 8-00 నాటిక, 8-30 సంస్కృత సాహిత్యమే లోకజీవన్; కాళిదాసే సాహిత్యమే ప్రసంగం, (హిందీ) డా॥ ఆర్యేంద్రశర్మ, 8-45 సుగమసంగీత్. 8-50 టుడేఇన్ పార్లమెంటు, 8-55 టాఫిక్ ఫస్టుడే, 9-00 అం॥వా, 9-15 ఉ॥వా, 9-30(ఢిల్లీ నుండి రిలే), 9-45 అహల్యాబాయ్ రూపకము (తెలుగు) 10-15 పద్మరస్, 10-30 అం॥వా, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి జనగణమన.

ఆంధ్రకు మద్రాసు ఫుట్‌బాల్ షీల్డు

మద్రాసు, ఆగస్టు 22

ఆంధ్ర ఫుట్‌బాల్ సంఘం జట్టుకు మద్రాసు ఫుట్‌బాల్ సంఘం షీల్డు లభించింది. టాస్ లో విజయలక్ష్మి ఆంధ్ర జట్టును వరించిన ఫలితముగా మన జట్టుకు ఈ గౌరవం దక్కింది.

ఇక్కడ నెహ్రూ స్టేడియములో నిన్న సాయంత్రం ఆంధ్ర ఫుట్‌బాల్ సంఘం ఎలెవన్, స్థానిక ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్లకు మధ్య జరిగిన టోర్నమెంటు కడపటిమ్యాచ్ అయినా అయాలు తేలకుండా సమాప్తమైనందున ఫలితాన్ని నిర్ణయించే నిమిత్తం టాస్ చేయవలసి వచ్చింది. ఉభయజట్లు చెరి ఒక గోల్ చొప్పున చేశాయి. ఈ టోర్నమెంటు షీల్డు జయటి పాంతానికి వెళ్లడం ఇది రెండవసారి. గత సంవత్సరం కూడా ఈ విధంగానే జరిగింది.

ఆంధ్ర జట్టులో రసూల్, జియా ఉద్దీన్, విశ్వనాథం, కరీమ్, సత్యనారాయణ్, నిగమడి. సుబ్బన్, హాబీల్, అబూద్, పరమేశ్వర్, రాజేష్ లు పాల్గొన్నారు.

డి'సౌజా వాలీబాల్ కప్:

ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టుకు లభ్యం

హైదరాబాదు, ఆగస్టు 22

నారాయణగూడ వై. ఎం. సి. ఏ. మైదానంలో గత సాయంత్రం జరిగిన డి'సౌజా కప్ వై. ఎం. సి. ఏ. 17 వ వార్షిక బహిరంగ వాలీబాల్ టోర్నమెంటు ఫయినల్ మ్యాచ్‌లో ఆంధ్ర ప్రదేశ్ పోలీసు జట్టు సికింద్రాబాదు ఏ. ఓ. సి జట్టును 15 - 10, 15-10, 15-8 స్కోరుతో ఓడించి కప్‌ను సైతం చేసుకున్నది.

జాలికల ఫయినల్ పోటీలో హైదరాబాదు వై. ఎం. సి. ఏ. జట్టు విక్టరీ ప్లే గ్రౌండు జట్టును ఓడించి ఆర్. బి. వి. ఆర్. రెడ్డి టాఫీని గెలుచుకున్నది. స్కోరు: 7-15, 15-10, 15-7.

జూనియర్స్‌కు ఉద్దేశించిన డా॥ నందన్ సింగ్ టాఫీ అంబర్‌పేట ప్లే గ్రౌండు జట్టుకు లభించింది. వీరు విక్టరీ ప్లే గ్రౌండు జట్టును ఓడించారు.

హైదరాబాదు మునిసిపల్ కమీషనరు శ్రీ అజిత్‌సింగ్ విజేతలకు టాఫీలను అందజేశారు. తొలుత అధ్యక్షుడు శ్రీ ఎల్. జె. విక్టర్ సదస్యులకు స్వాగతం చెప్పారు. వ్యాయామ విద్యా కార్యదర్శి శ్రీ జె. ఇ. శ్రీకరకుమార్ వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర బాడ్మింటన్ జట్టుకు బందేఅలీఖాన్ నాయకత్వం

ఇక్కడ సెప్టెంబరు 9 నుండి 12 వ తేదీవరకు జరుగనున్న దక్షిణ మండల బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రముఖ ఆటగాడు బందేఅలీఖాన్ నాయకత్వం వహిస్తాడు.

రాష్ట్రం తరపున వివిధ జట్లలో పాల్గొనే ఆటగాళ్ళ పేర్లు దిగువ పేర్కొనబడినవి:-

పురుషులు:-బందేఅలీఖాన్(కెప్టెన్) జహీరుల్ హసన్, విశ్వేశ్వర రెడ్డి, మహమూద్‌సమ్‌దాని, అన్వర్ పహీరీ.

మహిళలు:- కుమారి సరోజాగోపాలన్, కుమారి కుంది రాగోపాలన్, శ్రీమతి కీర్తి కుబ్బ.

జూనియర్స్:- మహబూబ్ అలీ, ఏ. సేన్, పుష్పపాత్రే.

శ్యామ్‌రావ్ హాకీటోర్నమెంటు

ఇక్కడ నిన్న జరిగిన మేయర్ శ్యామ్‌రావు హాకీటోర్నమెంటు సెమీ ఫయినల్ మ్యాచ్‌లో ఆంధ్ర ప్రదేశ్ పోలీసుజట్టు ఆంధ్రా ప్రదేశ్ సచివాలయం జట్టును ఓడించి ఫయినల్‌కు చేరుకున్నది. స్కోరు: 2-0. ఈరెండు గోల్స్ ఆట రెండు భాగాలలో వరుసగా ఔట్ సైడ్ రైట్ యశోయ, సెంటర్ హాఫ్ వి. ఫ్రాన్సిస్‌ల్ద్వారా లభించాయి.

ఫయినల్స్‌లో ఈ జట్టు ఏ. ఓ. సి. కేంద్రం జట్టుతో పోటీ చేస్తుంది.

రైల్వేకప్ బహిరంగ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్

గత సాయంత్రం ఇక్కడ జరిగిన రైల్వేక్లబ్ బహిరంగ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కడపటి మ్యాచుల ఫలితాలు ఈ విధంగా వున్నాయి:-

పురుషుల సింగిల్స్:- కాజిమ్ అలీ, ఆజాను 21 - 18, 21-12, 21-12 స్కోరుతో ఓడించాడు.

పురుషుల డబుల్స్:- కాజిమ్‌అలీ, షౌకత్‌హుసాయిన్‌లు హన్మంతరావు, మోహనరావులపై గెలుపొందారు. స్కోరు: 21-19 21-16, 21-19.

జూనియర్స్‌సింగిల్స్:- దిలీప్‌రాజ్ సర్వర్‌తో ఓడిపోయాడు.

స్కోరు: 21-16, 19-21, 21-16 18-21, 21-19.

జూనియర్స్ డబుల్స్:- సర్వర్, అన్వర్ లు దిలీప్‌రాజ్, అశోక్‌లను 21-17, 21-17, 10-21, 19-21, 21-17 స్కోరుతో ఓడించారు.

రెండవ డివిజను ఫుట్‌బాల్ లీగ్

ఇక్కడ గోషామహల్ స్టేడియంలో గత సాయంత్రం జరిగిన రెండవ డివిజను ఫుట్‌బాల్ లీగు మూడవ రౌండు మ్యాచులో ఆర్టిలరీ సెంటర్ జట్టు రెక్కన్ స్పోర్టింగు జట్టును 8-2 స్కోరుతో ఓడించింది.

జింఖానా మైదానంలో స్టేషన్ వర్క్‌షాపు ఇ. ఎం. ఇ. కేంద్రము. సిటీ కళాశాల పూర్వ విద్యార్థుల (జూనియర్స్) జట్లకు మధ్య జరిగిన మరో మ్యాచులో మొదట పేర్కొన్న జట్టు విజయం పొందింది. స్కోరు:8-0.

అఖిల భారత జట్టుకు పటౌడీ సారధ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

కెప్.ఆర్. ఇరానీ కప్పు కొరకు జాతీయ ఛాంపియనులయిన బొంబాయి క్రికెట్ జట్టుకూ, అఖిల భారత క్రికెట్ జట్టుకూ మధ్య సెప్టెంబరులో మద్రాసులో వార్షిక మ్యాచ్ జరుగుతుంది. అఖిల భారత జట్టుకు పటౌడీ నవాబు సారధ్యం వహిస్తాడు.

అఖిల భారత జట్టులో ఇంకా ఈ క్రింద పేర్కొన్న ఆటగాళ్ళు పాల్గొంటారు:

పి. జి. జోషీ (వైస్ కెప్టెన్), వి. కె. సుందరమ్(వికెట్ కీపర్), ఎం.ఎల్. జయసింహ, పి. పి. పోద్దార్, ఎస్. వెంకటరాఘవన్, వి. సుబ్రహ్మణ్యం, పి. ఎస్. చంద్రశేఖర్, హన్మన్‌సింగు ఆర్.ఎఫ్. సుత్రి, సలీమ్, దురానీ.

12 వ ఆటగాడు: రమేష్‌సక్సేనా.

రిజర్వులు: అంబర్‌రాయ్, పి. కె. వెల్లియప్ప బోస్సలే.

భారత క్రికెట్ కంట్రోలు బోర్డు కార్యదర్శి శ్రీ ఎం. చిన్నస్వామి ఈ పేర్లు ప్రకటించారు.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

11-45 క్లారినెట్: నిలయవిద్యాంసుడు,

మ॥ 12-30 హైదరాబాదు ఎ పలె, 2-01 కె. ఆర్, సుబ్రహ్మణ్యం,

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ పలె, 7-00 తె.వా 7-15 హైదరాబాదు ఎ పలె, 9-15 చెప్పుకోదగ్గ వార్తలు. 9-30 హైదరాబాద్ ఎ పలె, 10-15 వి.వి. నీలారాయ్ వీణ, 10.30 హైదరాబాదు ఎ పలె, 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్—సి

245.9 మీ (1220కిలోసై)

(వివిధ భారతి)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా,7-15 ప్రాంతీయ, 7-30 సంగీత శిక్షణ 7-45 వయోలిన్,వీణ: నిలయవిద్వాంసులు, 8-00అం॥వా, 8-15 హిం॥వా, 8-30 హైదరాబాద్ పలె,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజము, 1-30 లలిత సంగీతం, ఎమ్. ఎస్. రామారావు, 1-40 హిం.వా. 1-50 తె.వా.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాద్ పలె,6-00 పద్య పఠనము, 6-15 ప్రాంతీయవార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా, 7-15 విశేషాలు ప్రకటనలు, ధరలు, వాతావరణ 7-30 దేశీయ వైద్యపద్ధతులు: ఆయుర్వేదం ప్రసంగము, ఎస్ వి.ఎస్. వెంకటాచార్యులు 7-40 ఈ వెలపాట, 7-45 ఫిల్మ్ సంగీతము, 8-00 శరణి నాటికరచన: శ్రీ॥ చింతాదీక్షితులు, 8-30 హిందూస్థానీసంగీతము, 8-45 వాద్యబృందం, 8-55 టాఫిక్ ఫర్ టుడే 9-00 అం॥వా, 9-15ఫోకస్, 9-25 విరామ సంగీతము, 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 ప్రకటనలు 10-30 అం॥వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

వేలం ప్రకటన

నిరుపయోగమైన ఎలక్ట్రికల్ వస్తువులు, కాపర్ వైర్, లెడ్ వైర్, ఎలక్ట్రిక్ వైర్ వివిధపైజులతో గలవి, సింగిల్ ఫేస్ మరియు త్రిఫేస్ వీలింగ్ పంకాలు, ఫ్లడ్ లైట్స్, గీజర్స్, ఎల్స్‌పాస్‌పాన్లు, వాటర్ హీటర్స్, ఎలక్ట్రిక్ మోటార్స్, కాటర్ కూలర్స్, ఫ్యాన్సీ షేడ్స్, డి. పి. మరియు టి. పి. ఐ. సి. స్విచస్ మరియు ఇతర ఎలక్ట్రికల్ సామాను పెద్ద మొత్తములలోగల వాటిని 26-8-1965 ఉ॥ 11-30 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కార్యాలయ ఆవరణలో స్పెషల్ డివిజన్ నెం. 1 డైరెక్టర్ ఇన్‌ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసు ఎదుట ముకరంజాహిల్రోడ్, హైదరాబాద్‌నందు వేలం వేయబడును. నిబంధనలు ఇతర వివరములు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. డబ్ల్యు. డి. స్పెషల్ డివిజన్ నెం. 1 మరియు ఎలక్ట్రికల్ ఇంజినీర్ (జనరల్) పి డబ్ల్యు. డి. హైదరాబాద్ లోని నోటీసు బోర్డుపై చూడవచ్చును.

ఎలక్ట్రికల్ ఇంజినీర్ (జనరల్)
పి. డబ్ల్యు. డి. హైద్రాబాద్-దక్కన్.

10వ జయప్రదమైన సంయుక్త వారం

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ ఆర్ట్స్:

దేవత (తెలుగు)

నా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఝాన్సి కి రాణి), కంగర.

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

—వాణి రిలీజ్

13వ మహత్తరమైన (సోలో) వారం:

బసంత్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి రిలీజ్

స్వల్పాదాయ గృహాల నిర్మాణానికై ఈయేడు 8 లక్షలు

సహకారసంఘాల రిజిస్ట్రార్ మంజూరి

హైదరాబాదు, ఆగస్టు 23

వర్తమాన సంవత్సరానికి అంటవగ కాల్లో స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకాలకుగాను సహకార సంఘాల ప్రాంతీయ సంయుక్త రిజిస్ట్రార్ రు 8 లక్షలు మంజూరుచేశారు. ఈ మొత్తాన్ని సక్రమ విధానములో గృహనిర్మాణ సహకార సంఘాలు వినియోగించుకొని ప్రయోజనము పొందాల్సిందిగా కోరబడుతున్నది.

పార్లమెంటు అధికారాలు, హక్కులు

నిర్వచించే శాసనం అవసరమని అర్గురుఎం.పి.ల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పార్లమెంటు ఉభయ సభలకుగల అధికారాలు, ప్రత్యేక హక్కులు, ఇతరుల కోర్యం పనిచేయని విశిష్టతలు ఏమేమి ఉన్నాయో నిర్ధారించి నిర్వచించే ఒక శాసనము చేయాల్సిందిగా అర్గురు పార్లమెంటు సభ్యులుకోరారు.

శ్రీయుతులు ఎన్. సి. ఛటర్జీ, హెచ్ వి. కామత్, శ్రీమతి రేణు చక్రవర్తి, అటలుబిహారీ వాజపేయీ, ఎస్. ఎం. బెనర్జీ, మధులిమాయెలు నిన్న తమ కోర్కెను వెల్లడిస్తూ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

విదేశీ మార్కెట్లకు అరటి, ద్రాక్ష ఎగుమతి

ద్రాక్ష ఉత్పత్తిదార్ల సభలో డాక్టర్ కృష్ణమూర్తి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 23

అరటిపండ్లు, తదితర పండ్ల అభివృద్ధిసంస్థ అరటిపండ్లను సింగపూరుకు విమానాలలో ఎగుమతిచేసే ప్రయత్నం జరుగుతుందనీ, ఈసంస్థ మేనేజింగ్ డైరెక్టరు డాక్టర్ యస్. కృష్ణమూర్తి అన్నారు. భారతదేశపు దాడిపండ్లను ఎగుమతి చేయుటకు ఇది తొలిచర్యగా మాత్రమే జరుగుతున్నారు.

మనపండ్లు విదేశీ మార్కెట్టులో ప్రాబల్యము సంపాదించేవరకూ, అధికంగా ఉన్న విమాన రవాణా ఛార్జీలకు సబ్సిడీ ఇప్పించమని కోరుతున్నామని డాక్టరు కృష్ణమూర్తి చెప్పారు.

నగర దాడి ఉత్పత్తిదార్ల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ వీరీ విషయాల్ని చెప్పారు.

దాడి అమ్మకాలమీద విదేశ మారక ద్రవ్యం సంపాదించవచ్చన్నారు. సెప్టెంబరు-ఏప్రిల్ మాసాలలో, విదేశీ మార్కెట్లలో దాడి పండ్లు బాగా అమ్మకమవుతాయని, ఈ తరుణంలోనే మన దాడిను, ముఖ్యముగా హైదరాబాదులోపండే అనబ్-ఎ-షాహీ రకాన్ని ఎగుమతి చేయాలని అన్నారు.

భారతదేశంలో పండే దాడి ఉత్తమమైన సారాయిని తయారు చేయుటకు పనికివచ్చేది లేదని పరిశీలించుటకు యూరపులోని నిపుణులను ఆహ్వానించామని డా॥ కృష్ణమూర్తి వెల్లడించారు.

భారతదేశపు అరటిపండ్ల విదేశీ మార్కెట్టులో అతిత్వరలో ఆదరణ పొందుతాయన్న విశ్వాసము తమకున్నదన్నారు. భారతదేశంలో సుమారు 75రకాల అరటిపండ్లు పండుతున్నాయని, వీటిలో రెండురకాలు విదేశీ మార్కెట్టుకు తగినవని డాక్టరు మూర్తి అన్నారు. మనము ఈ రెండు రకాలను అభివృద్ధిచేసి, ఇతర రకాలను కూడా వాటితోపాటు విదేశీ మార్కెట్టుకు పంపవచ్చని అన్నారు.

అరటి తదితర పండ్ల అభివృద్ధి సంస్థలో భారతప్రభుత్వము కూడా భాగస్వామిని అయ్యే అవకాశము వున్నదని చెప్పారు. ఈసంస్థ శాఖలు, మదరాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో ఉన్నాయి.

రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు డా॥ టి. వి. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు

తమిళ్ గేయాలు

డుషాంబె, ఆగస్టు 23

18-14 శతాబ్దాలకు చెందిన ప్రఖ్యాత భారతీయ కవి, హనస్ దెహ్లావీ, పర్షియన్ భాషలో రచించిన గేయాలు మొట్టమొదటిసారిగా తజిక్ రిపబ్లిక్ లో ప్రచురింపబడ్డాయి. సోవియట్ దేశంలో అవి ప్రచురింపబడటము కూడా అదే ప్రథమం. అగ్రంథములో చాలా పు 800 పుటలున్నాయి.

శాఖలుమారిలాభంలేదు, విధానంలో మార్పు రావాలి

ఆహార విధానాన్నిగూర్చి శ్రీ పిల్లలమర్రి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 23

ప్రభుత్వ ఆహార విధానములో మార్పు రాకుండా, ఆ మంత్రిత్వశాఖ ఒకమంత్రినుండి మరొక మంత్రికి మారటంవల్ల లాభము ఉండదన్న అభిప్రాయాన్ని శాసనసభలో పలువురు వాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నిన్న విలేఖరులతో మాట్లాడుతూ వ్యక్తము చేశారు.

ప్రభుత్వ పాలనాశాఖలలోనూ, సహకార సంస్థలలోనూ, స్థానిక స్వయము పరిపాలనా సంస్థలలోనూ జరిగిన బాధు పీడి, అవినీతికి సంబంధించిన పలు సంఘటనలు ప్రశ్నోత్తరాల సమయములో వెల్లడైనాయని ఆయన శాసనసభ వర్షాకాల సమావేశాన్ని సమీక్షిస్తూ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వము నెరవేర్చుకుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తము చేశారు.

ఆహార సమస్య కీలోసిన్ కొరత ప్రభుత్వాన్ని తీవ్ర విమర్శలకు గురిచేశాయన్నారు. ఆహార ధాన్యాల వ్యాపారాన్ని జాతీయము చేయకపోతే, పట్టణాలలో రేషనింగ్ అయ్యవదముగా అమలు జరుపలేమన్నారు.

సభలో దాదాపు 40 మంది సభ్యులు ఆహార కొరత పై ప్రసంగించారనీ దీనిని బట్టి పరిస్థితి ఎంత తీవ్రముగా ఉందో అర్థమవుతుందని చెబుతూ ప్రభుత్వము మాత్రము దీన్ని సమర్థంగా గ్రహించలేదన్నారు. ప్రభుత్వము వెంటనే కరువు నివారణ పనులను ప్రారంభించాలని, కరువు ప్రాంతాలకు జరిగే సహాయాన్ని, అఖిలపక్ష కమిటీల ద్వారా జరిగేట్లు చూడాలన్న అభిప్రాయాన్ని ప్రతిపక్ష వాయకులు వ్యక్తము చేశారు. వ్యవసాయ కూలీల కనీస వేతనాల కమిటీ నిర్ణయాన్ని పూర్తిగా మార్చాలన్నారు.

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులను ప్రవేశపెట్టి, ఛాన్సలరు, వైస్ ఛాన్సలర్లను నామినేట్ చేసే పద్ధతి మంచిది కాదన్నారు. సభ్యుల వర్తనిరేకత వల్లనే, బిల్లును ఈ సమావేశంలో ఆమోదించకుండా సెలెక్టు కమిటీకి పంపుటకు ప్రభుత్వము అంగీకరించింది అన్నారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ

హైదరాబాదు, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యాలయము రేపటినుండి కళాభవన్‌లో పని ప్రారంభిస్తుంది. రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యక్రమాలు కళాభవన్ ఆవరణలోనే ప్రారంభమై సాగుతున్నాయి. లలిత కళా అకాడమీ కార్యక్రమాలుకూడా ఇప్పుడు కళాభవన్‌లో నిర్వహించబడుతున్న విషయము పాఠకు తెలిసినదే. ఈ అకాడమీల కార్యస్థానముగా రవీంద్ర భారతి ప్రక్కనే కళాభవన్ నిర్మాణమైంది. దీనికి రాష్ట్రపతి ప్రారంభోత్సవము జరిపి ఉన్నారు.

జైమినీ-5 రోడసీనౌక ఎనిమిది రోజుల యాత్ర

హన్టన్, టెక్సాస్, ఆగస్టు 23

రోడసీనౌక జైమినీ-5లో విద్యుత్ ఉత్పత్తి మామూలు స్థితికి రావటము చేత, నౌక ఇక అనుకొన్నట్లు ఎనిమిది రోజులు అంతరిక్షములో ఉంటుందని నిన్న ప్రకటించారు. ఈ నౌకాయాత్రను నడుపుతున్న శాస్త్రవేత్త క్రిస్టోఫర్ కాస్టు, "ఈలక్ష్యానికి అంతరాయము కలుగుతుందని అనుకోవటము లేదు" అన్నారు. విద్యుత్ ప్రసారము ఆగిపోనట్లు నౌకలో జరుగుతున్నదని కంట్రోలు కేంద్రములోని శాస్త్రవేత్త రిచర్డు గ్లోవర్ అన్నారు.

విద్యుత్ సప్లయి సరిగా లేకపోవటముచేత జైమినీ 5 నౌక ఆరుసార్లు భూమిని చుట్టి దిగుతుందని తొలుత ప్రకటించబడింది.

నౌక ఆఖరి అంచలో వదలివేసిన రాకెట్‌ను పట్టుకొని పయనించే పని నిన్న జరిగి ఉండవలసింది కాని ఆ ప్రయత్నము విరమింపబడింది. తరువాత భూమి మీదనుండి ప్రయోగింపబడే మరొక రాకెట్టును పట్టుకొని తిరుగుటకు, నౌకలోని వారు ప్రయత్నిస్తారు.

వచ్చే అక్టోబరులో పంపదలచిన జైమినీ రోడసీ నౌకలోని గగన విహారులు, కేప్ కెనడీనుండి ప్రయోగించబడే రాకెట్‌ను పట్టుకుని తిరుగుటకు ప్రయత్నిస్తారు.

నౌకలో ఉన్న కూపర్, కోనార్డులు సరిగా నిద్రపోలేదు; వారు 80 గంటల ప్రయాణ కాలములో తినవలసినంత తినలేదు. నీరును మాత్రము మామూలుగా తీసుకొన్నారు. ఈదశలో వీరు అనలసి పోవటము శేయస్కరంకాదని వీలయినంత విశ్రాంతి తీసికొమ్మని రోడసీ యాత్రికులకు సందేశాలు పంపామని డా॥ కె చెప్పారు.

అంజలిలో

ఉ॥ 10-30కు ప్రత్యేక ఆట

గుడిగంటలు (తెలుగు)

నా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, జగ్గయ్య.

రేట్లు: 40, 80 పైసలు, రు. 1-20, రు. 1-60.

శ్రీ పట్టంతానుపిళ్ళై త్రివేండ్రం చేరిక

త్రివేండ్రం, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై కాత్యాయనీమేకంగా ఈవేళ విమానంలో త్రివేండ్రంచేరారు. ఆయన కేరళలో వారంరోజులుంటారు. విమానాశ్రయంలో కేరళ గవర్నర్ శ్రీ ఎ.పి. జైన్ శ్రీ పిళ్ళై దంపతులకు స్వాగతం చెప్పారు.

నేటి రాత్రి

చక్రధర ఫిలిమ్స్:

తుపాకి పిల్ల (తెలుగు)

నా॥ మనోహర్, రామ్‌దాస్, మోహన్, ఇందిరాదేవి.

దర్శకత్వం: జి. విశ్వనాథం

సంగీతం: వెండ్యాల శ్రీనివాసరావు

రాహత్-ముషీరాబాద్ ఆటలు: 6-00, 9-80

రీగల్-ఖైరతాబాద్ ఆటలు: 6-30, 9-30

—విజయ రిలీజ్

18వ వారం

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

నా॥ శాంతారావు, రాజశ్రీ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

జగత్-సైదాబాద్ ఆటలు: 6-00, 9-30

మరియు

కృష్ణటాకీస్ సూర్యాపేట — వెంకటలక్ష్మి ఖమ్మం మెట్ట

ప్రభాత్-నిజామాబాద్ 27-8-65 నుండి

శ్రీమహల్-రాయచూర్

-పూర్ణాపిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి — నేడే చూడండి

గంగా చిత్రా సమర్పించు:

చాంద్ ఔర్ సూరజ్

నా॥ అశోక్ కుమార్, ధర్మేంద్ర, నిరూపరాయ్, తనూజ, ధుమల్, సంజీవ్, అనిత్ సేన్, జానీవిస్కీ, మధుమతి, తరుణ్ బోస్.

నిర్మాత, దర్శకుడు: దులాల్ గుహ — సంగీతం: సలీల్ చౌదరి

రాయల్ హైదరాబాదు — మినర్వా సికింద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30

అస్సర-బారంగాబాదు

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

6వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్: వీరాభిమన్యు

నిర్మాత: సుందర్‌లాల్ నహతా-దూండి — దర్శకత్వం: వి. మధుసూదనరావు

సంగీతం: కె. వి. మహాదేవన్

నా॥ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన, జి. వరలక్ష్మి, పద్మనాభం, గీతాంజలి, ఎస్. వరలక్ష్మి.

ప్రభాత్-హైదరాబాద్ — కమల్-హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 5-45, 9-30

ప్యారడైజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-45

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ — రమేశ్-నిజామాబాద్



భారీ విద్యుత్పరికరాల కర్మాగారపు బాలానంద సంఘం సాంస్కృతిక కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 28

భారత్ భారీ విద్యుత్పరికరాల కర్మాగార నిర్మాణానికి చెందిన బాలానంద సంఘం, వయోజన విద్యా కేంద్రం ఆధ్వర్యాన వి. హెచ్. యి. మాధ్యమిక పాఠశాల ఆవరణయందు ఇటీవల ఒక సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు శ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ప్రొజెక్టు చీఫ్ ఇంజినీర్ మేజర్ రంగస్వామి మన్నెల్లరకూ ప్రేమాస్పదుడైన మునిదేవు ప్రథమ ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రమును ఆవిష్కరించారు. శ్రీ వి. వెంకటేశ్వరరావు పండిత్ నెహ్రూ గుణగణములను ప్రశంసిస్తూ పద్యములు చదివారు.

శ్రీయుతులు రంగారావు సోమేశ్వరరావు ప్రార్థనానంతరము శ్రీ బాదిరా బృందమువారు దేశభక్తిగీతములు, గీతములుపాడి ప్రేక్షకులను ఆహ్లాదపరిచారు. తదుపరి కొందరు బాలికలు నృత్యములు చేశారు. కొందరు విచిత్ర వేషధారణతో, మరికొందరు వివిధ భాషలలో పాటలుపాడి, ప్రేక్షకులను ఆనందపరిచారు.

శ్రీ ఎ. రఘునాథరావు ఈ కార్యక్రమము ఏర్పాటుచేశారు. శ్రీ అంజనేయులు కార్యక్రమము నడిపించారు.

శివరాంపల్లి ఆశ్రమంలో ఖాదీ ప్రశిక్షణా విద్యాలయం

హైదరాబాదు, ఆగస్టు 28

ఈ మధ్యనే శివరాంపల్లి ఆశ్రమమేనేజింగ్ ట్రస్టీ శ్రీ లోకర్సీలాల్ కాపడియా కార్యాలయంలో జరిగిన ఆశ్రమ ధర్మకర్తల సమావేశంలో ఖాదీ ప్రశిక్షణ విద్యాలయం ప్రారంభించవలెనని నిర్ణయించబడింది. ఆశ్రమంలో సాగుచూపున్న వ్యవసాయం, నూనె గానుగ, ప్రకృతి చికిత్స, దంపుడు బియ్యం మొదలగు కార్యక్రమాలను సమర్థవంతంగా సాగించుటకు నిర్ణయించబడింది కూడా.

అవసరమైతే యుద్ధ విరమణ రేఖ దాటుతాం

లోకసభలో రక్షణమంత్రి శ్రీ చ్యవన్ ప్రకటన

కొత్త ఢిల్లీ, ఆగస్టు 28

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖను పరిరక్షించేందుకు అవసరమని తోస్తే అరేఖను దాటి వెళ్ళి కూడా భారతదేశం కృషి చేయడానికి వెనుకాడదని ఈవేళ లోకసభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తెలియ జరిచారు.

జమ్ము - కాశ్మీర్ కాలా పరిస్థితిని గురించి శ్రీ చ్యవన్ ఒక ప్రకటనచేసిన తదుపరి అనేక అనుబంధ ప్రశ్నలు రాగా వాటికి జవాబిస్తూ అవసరమైతే భారత దళాలు యుద్ధవిరమణ రేఖను దాటగలవని కూడా తెలిపారు.

నేడు పలువురు సభ్యులు యుద్ధ విరమణ రేఖ వెంబడి గల సమితిపరిశీలకుల పాత్రను గురించి ఉద్దేశ్యంగా ప్రశ్నలు వేశారు. పాకిస్తానీ సాయుధులు యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘిస్తున్నచో సమితి పరిశీలకులు ఏమీ నిరోధించలేకపోయారనీ వారు నిష్ప్రయోజనముగా ఉండిపోయారనీ శ్రీ చ్యవన్ జవాబిచ్చారు.

మరి సమితి పరిశీలకులు నిష్ప్రయోజనముగా ఉండి పోతున్నప్పుడు ప్రభుత్వం ఏమి చేయదలిచింది కచ్చితంగా చెప్పవందుకు శ్రీ హెచ్ ఎన్. ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) మరి వొక రిద్దరు సభ్యులు ఆక్షేపణలు తెలిపారు.

అప్పుడు ప్రధాని శ్రీ శాస్త్రి జోక్యం కలిపించుకొని జాతావర్తమానాన్ని గురించి ప్రభుత్వం సభలో తెలిపిన తర్వాత జాబితీద ఇంకా ప్రశ్నలు చేయడం బాగుండదనీ ఈ పద్ధతిమారకపోతే అసలు ప్రకటనలుచేసే విషయమై ప్రభుత్వం తన విధానం మార్చుకోవలసి రావచ్చునని అన్నారు.

రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ రక్షణ వర్గం ప్రకారమే అన్ని ఉత్పత్తి కార్యక్రమాలూ సాగుతున్నాయనీ జాప్యమేమీ లేదనీ ఈ ఉత్పత్తి కార్యక్రమాలకు విదేశీ మారకద్రవ్యం లభింపజేయడంలో కష్టమేమీ ఉండదనీ అన్నారు. ఆయుధాల ఉత్పత్తిలో భారతదేశం స్వయం సమృద్ధమవుతున్నదనీ ఇప్పుడు కావించుకుంటున్న దిగుమతులు చాలస్వల్పమనీకూడా ఆయన వివరించారు.

లోకసభలో నేడు మరో ప్రశ్నకు జవాబిస్తూ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ పాకిస్తాన్ మన సరిహద్దులను ఇటీవల ఉల్లంఘించడం ప్రారంభించిన తర్వాత చైనా - ఇండియా సరిహద్దులలో మోహరింపు అంతగా కనిపించలేదన్నారు. మే 9 న ఇండియా - టిబెట్ సరిహద్దుల్లో మన సైన్యము మధ్యద్వారా చైనా సేనలుఅరమైలుదూరం మన భూభాగంలోకి వచ్చాయనీ మన దళాలు ఎదురు కాల్పులు జరుపగా వెళ్ళిపోయాయనీ అప్పటినుండి యిటువంటి సంఘటనలు సంభవించలేదనీ శ్రీ చ్యవన్ వివరించారు.

కాశ్మీర్‌లో శాంతిపరిస్థితిని గురించి శ్రీ చ్యవన్ నేడు లోకసభలో కావించిన ప్రకటనలో భారత రక్షణ దళాలు యుద్ధవిరమణ రేఖవెంబడి తమ స్థావరాల్లో సుదృఢంగా నిలిచి ఉన్నాయనీ అపాడవునా దాడిదారులకు తగినజవాబిస్తూనే ఉన్నాయనీ వివరించారు. అయినా ఇంకా కొద్దిమంది దొంగదాటు దాడిదారులతో మనం వ్యవహరించాలని దృష్టిలో ఉంచుకొని మన దళాలు జాగరూకతగైకొని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దొంగదాటు దాడుల సంఘటనలు కూడా తగ్గుముఖంలో ఉన్నట్లు శ్రీ చ్యవన్ ప్రకటనలో ఉంది.

ఇటువంటి ప్రకటనే రాజ్యసభలో ఉపప్రధాని శ్రీ ఎ. ఎం. థామస్ చేశారు. పార్లమెంటుకు కాశ్మీర్ కాలాన్ని వర్తమానం అందజేయడానికి ఉద్దేశించబడిన కార్యక్రమం ప్రకారము ఇది మొదటి ప్రకటన.

పాకిస్తానీదాడిదారుల్ని ఏరివేసే కార్యక్రమంలో కాశ్మీర్ సంఘర్షణలందు 8 గురు అధికారులు ఇరువురు కె. పి. ఓలతో పాటు 89 మంది భారతీయ సైనికులు చనిపోయారనీ 29 మంది పోలీసులు కూడా మరణించారనీ శ్రీ చ్యవన్ తెలియజేశారు. మన దళాలు అర్గురు అధికారులతో సహా 874 మంది పాకిస్తానీ దాడిదారుల్ని చంపాయి. మరో 400 మందిని కూడా చంపివట్లు తెలిసింది. 95మంది మన దళాల నిర్బంధములో ఉన్నారు.

పంటలకు తగిన ఎరువులు

మైసూరు రైతుల ప్రయోగాలు

బెంగళూరు, ఆగస్టు 28

మైసూరు రైతు మార్పులకు ప్రతికూలమా? మార్పువలన ప్రయోజనం ఉంటే మారటానికి అతడు సుముఖుడేనా?

ఇటీవల జరిగిన ఒక ఎరువుల వాడకము ప్రయోగంలో ప్రశ్నకు కొంతవరకు సమాధానం దొరికింది. అసలు ఈ ప్రయోగ లక్ష్యం రసాయన ఎరువుల పట్ల రైతుల ఉద్దేశం తెలుసుకోవటం కాదు. రాగిపంటకు కృత్రిమ ఎరువులను ఏమోతాదులో వేయాలో నిర్ణయించేందుకు ఇది జరిగింది.

తుంకూరుదగ్గర కైదాల గ్రామ రైతు సంఘపు ఈ ప్రయోగములో పాల్గొన్న పదకొండు మందిలో ఒకరు. మైసూరు రాష్ట్రంలో రాగి పండించే ఎడు ముఖ్య ప్రాంతాలకు చెందిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరందరూసన్నకారురైతులే. వీరి కమతాలు 2 మొదలు 10 -ఎకరాలలోపులే ఈకమయలలో ఒకటిన్నర ఎకరాలలో 1964 జులై-ఆగస్టులలో వేసినరాగిపైరులో 16విధాలుగా ఎరువులు వాడిచూచారు.

దుక్కి దున్నకం, విత్తనాలు చల్లటము, కలుపుతీయటం వగైరా అన్ని పనులూ ఈరైతులే స్వయంగా తమ మామూలు పద్ధతులలోనే చేసుకున్నారు.

విభిన్నరసాయనఎరువులనుసరవరాదేసి వాటిని వాడవలసిన మోతాదులను గురించి మాత్రం తెలిపారు. నవంబరు నాటికల్లా పంటకోశారు. మామూలు ఎరువులకు మినహా రసాయనిక ఎరువులు వాడని పొలాలలో ఎకరాకు 900 పౌన్లు పంట మాత్రమే వచ్చింది. కాగా 450 పౌన్ల అమోనియం, 180 పౌన్ల సూపర్ ఫాస్ఫేటు వాడిన పొలాలలో ఎకరాకు 1900 పౌనులు పంట దిగుబడి అయింది. (మామూలుగా అయితే ఎకరాకు 150 పౌనులు అమోనియం సల్ఫేటు, 90 పౌనులు సూపర్ ఫాస్ఫేటు వాడతుంటారు)

ఈ ఎరువులు వాడిన చేలలో అదాయం, ఈ ఎరువులు వాడని చేలకంటె రెట్టింపు వచ్చింది. ఈ అదాయంలో ఎరువుల ఖరీదు మినహాయించబడింది.

ఈ ప్రయోగ ఫలితాలను చూసిన తరువాత సంజప్ప ఇంకా కొందరు పాతకాలపు రైతులు అదనపు ఎరువులు కొనుగోలుకు అప్పులకోసం వరసతి సంఘాలను ఆశ్రయించారు.

వివిధ రకాల పరిపైరు పై రసాయనిక ఎరువుల ప్రభావాన్ని గురించి తెలుసుకోటానికి గత సంవత్సరము మరొక పరిశీలన ప్రారంభించారు. మూడు రకాల పరిపాటారు. మొక్కకి మొక్కకిమధ్యఉండేఎడంలో మార్పులు చేశారు. సరళని ఎరువు వాడారు.

కైచుంగ్-6 మాత్రం ఎడం తక్కువగాఉన్నా సరళని ఎంతవాడి వాంఛనీయమైనదే. ఎకరాకు 600 పౌన్ల అమోనియం సల్ఫేటు 850 పౌన్లు సూపర్ ఫాస్ఫేటు, 100 పౌన్ల పొటాష్ చేయగా కైచుంగ్-65 విత్తనము వేసినపొలంలో 600 పౌన్ల ధాన్యం దిగుబడి అయింది. ఇది కె.గుళూరు ప్రాంతంలో మామూలు పరిపంట దిగుబడికంటె మూడురెట్లు అధికం.

కైచుంగ్-65 సాధ్యమైన దియ్యం కానప్పటికీ అన్నంకాగానే అవుతుంది. అయితే దీని చాద్యం గురించి ఇంకా పరిశీలనలు జరుగవలసిఉన్నది.

.....

ప్రత్తికి కొత్త చీడ పురుగు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ప్రత్తి మొక్కల వేళ్ళను అంటి కాశవంతెత్తే పేలు ఇటీవల మన దేశములో ఎక్కువవుతున్నాయి. ఈ పేళ్ల పేలు చాడిదేనిన మొక్కల ఆకులు వసువుకారి కొద్దిగా ముడుచుకుపోతాయి. ఈపేలు విజృంభిస్తే ఆకులు ఎండిరాలిపోతాయి. ఆమొక్కయొక్క పక్క వేళ్ళూ, సూక్ష్మమైన వేళ్ళూ దెబ్బతింటాయి.

0.04శాతంఎండ్రిన్‌నుగాని,0.1శాతం మెలాథియానుగాని,0.02 శాతం పెరాథియాను గాని, 0.2 శాతం మెటాసిస్టాక్స్‌గాని ప్రయోగించిన ఈ పేలు చనిపోతాయని మైసూరురాష్ట్ర వ్యవసాయశాఖ వారు కనుగొన్నారు.

ప్రతి ప్రత్తి మొక్క మొదలువద్ద అరలీటర్ మందుద్రావాన్ని పోయాలి.

రాగిపేలకు ఎండ్రిన్

ఎండ్రిన్ (0.02 శాతము) భూమిలోకివెళ్లడం ద్వారా రాగిపైరునుపట్టు పేలను అరికట్టవచ్చునని తద్వారా హెక్టారుకు 988కిలోలఆదనపుధాన్యం పొందవచ్చునని కోయిల్‌పట్టి (మదరాసు) లోని ప్రాంతీయ పరిశోధనాలయం వారు తెలుపుకున్నారు.

ఈపేలు చిన్నవి; మరివి తెలుపు రంగులో ఉంటాయి. యివి గుంపులు గుంపులుగా వేళ్ళపైచేరి అందలి రసమును పీలుస్తాయి, మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. ఈపేలను చంపకపోయిన ఆమొక్కలుఎండి చనిపోతాయి.

కనుక ఎండ్రిన్ (0.02 శాతము) ను రాగిపైరు మూడువారాల వయసున ఉండగా మొదటి సారి, మరొక మూడువారాలానిదపరెండవసారీచల్లాలి

ఆవుకు మైలతుత్తం

ఆవుకు దాని మేతతోపాటు మైలతుత్తము (కాపర్ సల్ఫేటు) పెట్టడం ద్వారా దాని రెండు ఈతల మధ్యకాలాన్ని తగ్గించవచ్చును అని ఇజ్ నగరులో జరిగిన పరిశోధనలు తెలిపాయి.

అక్కడ ఆవులకు రోజూ పెట్టే గోధుమపొట్టు, బార్లీ, వేరుసెనగపిండితో పాటు అరగ్రాము మైలతుత్తము పెట్టబడింది. ఆవులు పచ్చిగడ్డి కూడా మేసేవి.

ఇదివరకటితరం ఆవుల యొక్క రెండేసి ఈతలమధ్యకాలం (ఇలా మైలతుత్తం ఇవ్వని ఆవులతో పోల్చగా, సగటున 72 రోజులుతగ్గినట్లుతెలిసింది.

దేశ భాషాపండితోపాధ్యాయుల సమ్మేళనము

హైదరాబాదు, ఆగస్టు 28

దేశ భాషా పండితోపాధ్యాయుల సమ్మేళనము ఈనెల30న శ్రీ ఎస్. టి. పి.వి కూర్మాచార్యులు (ఎం.ఎల్.సి.) అధ్యక్షతను సుల్తాన్‌బజార్ ప్రభుత్వోన్నత పాఠశాలలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖామాత్యులు శ్రీ పి.వి. నరసింహారావు సభను ప్రారంభించారు.

కన్వీనర్ శ్రీ చవాకుల నరసింహమూర్తి స్వాగతము చెపుతూ పండిత సమ్మేళనము ఏర్పాటుచేసిన ఉద్దేశ్యమును వివరించారు. జాతీయ భాషల సమస్య స్వతంత్రము సిద్ధించి 18సం.అయినప్పటికీ అలాగే యున్నది. భారతీయ భాషలను వికసింపజేసి ప్రభుత్వ విద్యా ప్రణాళికలో ఆయా భాషలకు సముచిత స్థానము కలిపించవలసియున్నది. పండితులందరూ భారతీయ భాషలను ఆయా ప్రాంత ప్రభుత్వ భాషలుగా చేయుటకు ఇతోధికంగా కృషిచేయవలసినదిగా ఆయన కోరారు.

శ్రీ పి.వి. నరసింహారావు తమ ప్రారంభోపన్యాసములో "తెలుగును రాజభాషగా చేయుటలోని చిక్కులు, ఆఫీసు కార్యకలాపములు నెరవేర్చుటలో గల ఇబ్బందులు వివరించారు ఇతర రాష్ట్రములలో ప్రాంతీయభాషలను రాజభాషలుగా చేసినమా వారి కార్యక్రమములు ఇగ్లీషులోనే జరుపుకొనుచున్నారు. ఆ పద్ధతిలో రాజభాషగా రట్టము చేసినతమ్మకమున ప్రయోజనమేముండగలదు. అందుకు మనమెంతో కృషిచేయవలసియున్నది. తెలంగాణాలో ఉర్దూకాయి బాగా కృషిచేయడం జరిగినది. తెలుగులో సట్టికృషిజరుగవలసిఉంది. విశ్వవిద్యాలయాలలో బోధనా మాధ్యమును ఒక్కసారిగా మార్చినందు వల్ల ఒక తరమునకు పూర్తినష్టము కలగడమే గాక అన్ప్రాంతాలలో వారు పని చేయడం కష్టంగా ఉంటుంది. ఇంగ్లీషు బోధనకయి ఎన్నెన్నో పాఠశాలలు తెరువబడుతున్నాయి. ఆ భాష అన్ని విధములా ఎంతో అభివృద్ధి గాంచింది. అదేవిధంగా మన భాషలను అభివృద్ధి చేసుకోవాలి. రచయితలు దీనికెంతో దోహదంచేయగలరు. ఏ పనికయినను సమర్థవంతమైన భాషలుగా మన భాషలను సమృద్ధమొనరించాలి అని శ్రీ పి.వి. అన్నారు.

శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య ఉపన్యసిస్తూ తెలుగును మన అధికార భాషగా చేసుకొనడానికి అందరిమండి ప్రోత్సాహము లభింపవలసియున్నదనీ మూలపడియున్న మన భాషా వైభవాన్ని ఉపయోగించుకోవాలనీ విద్యార్థులలో మాతృభాషపై మక్కువను కలిగేట్లుచేయుట ఉపాధ్యాయుల విధి అనీ అన్నారు. శ్రీ బి. శ్రీరామమూర్తి ఉపన్యసిస్తూ విశ్వవిద్యాలయములలో ప్రాంతీయభాషలే బోధనా మధ్యమములుగా మండవలెనన్నారు మూడవతరగతినుండి ఇంగ్లీషు ప్రవేశపెట్టుటలో రాజకీయ కారణములేవి హిందీకిగల అభివృద్ధి ఆ స్థాయి ఎలా ఏర్పడగలదుఅని ఆయన ప్రశ్నించారు.

శ్రీ డి. రాజన్న "భాషా పండితులుగా మనం మన కర్తవ్యములను నెరవేర్చుతూ వేతనములు మొదలగు సమస్యల పరిష్కారము ఉపాధ్యాయుల సంఘమునకు వదలవలెను. బోధనాపద్ధతులలో నూతన విధానాలను అనుసరిస్తూ మన భాషలను ఉన్నతికి కృషిచేయవలసిన బాధ్యత పండితులపై ఉన్నదనీ, తరచు కవులు, పండిత గోష్ఠులు, సమ్మేళనములు జరుపుకొంటూ ఉండడం కూడా ఆ కృషికి దోహదం చేకూరగలదని చెప్పారు.

తదనంతరము దిగువతీర్మానములు ఏకగ్రీవముగా చేయబడినవి:-

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సత్వరమే తెలుగును రాజభాషగా చేసి దానికి తగు ప్రోత్సాహమివ్వవలసింది; 2. హైస్కూళ్ళలో, కాలేజీలలో హిందీభాషాధ్యయన కాలము ప్రభుత్వము పెంచవలసింది; 3. ప్రతి కాలేజీలో దేశభాషలను బలిష్ఠముగా తీసుకొని అభ్యసించుటకు అవకాశం కల్పించాలి. 4 ప్రతికాలేజీలో దేశభాషలన్నింటిలో సీనియర్ లెక్చరరు, గతి లేదు హోదాగల, స్థానములను ఏర్పాటుచేయాలి. 5. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి ఉన్నతపాఠశాలలో గంటల నియమము వర్తించకుండా దేశభాషలలో ప్రథమ, శేష పండిత పదవిని ఏర్పాటుచేయాలి. 6. ఆంధ్రప్రదేశ్‌లోని బహుభాషాసాధక, హైయ్యర్ సెకండరీ పాఠశాలలో రు. 180-375 శేషిగల స్థానము హిందీలో కూడా ఏర్పాటుచేయాలి, 7. పండిత సమస్యలను పరిష్కరించుటకు దేశ భాషల సాహిత్యనిర్మాణములో తోడ్పడుటకు ఒక ఉపసమితిని ఏర్పాటు చేయడమైనది. తీరిగువ నుదహరించిన వారు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి:

అధ్యక్షులు శ్రీ యస్.టి.పి.వి. కూర్మాచార్యులు, ఎం.ఎల్.సి. కార్యదర్శి శ్రీ చవాకుల నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు శ్రీ యం. ఆంజనేయమూర్తి, తెలుగు, శ్రీ సియారామ్ గుప్తా హిందీ, శ్రీ రంగాచార్యులు సంస్కృతం, ఉర్దూ ప్రతినిధి పేరు తరువాత సూచించబడును

ప్రపంచ గడియారం

హాంకాంగ్ ఆగస్టు 28

సరికొత్తదీ, అద్భుతనమునదీ అయిన 'గోప్లెక్స్' యంత్రాన్ని చూస్తే జర్మనీలోగానీ, న్యూయార్కు, మాస్కో, బెర్లిన్, న్యూఢిల్లీ, టోక్యో హాంకాంగ్‌లలో అసమయాన ఎంతటైమ్ అయిందో తెలుస్తుంది. దీనికోసం లెక్కలువేసికోవలసిన అవసరంలేదు. టూమ్ గాటిర్గు అనే పత్రిక జర్మనీ ఉపాధ్యాయుడు దీనిని తయారిపెట్టారు. ఇలాంటివి జర్మనీలోని ఫ్యాక్టరీలలో ఉత్పత్తి చేస్తున్నారు కూడా. దీనిపేరు "గోప్లెక్" అని నామకరణం చేశారు.

(యు. పి. ఎస్)

సర్దారునగరు పాఠశాల విద్యార్థి సంఘం

సర్దార్‌నగర్, ఆగస్టు 28

నేరెళ్ళ కాలూకాలోని సర్దార్ నగర్‌లోగల జిల్లాపరిషత్ మాధ్యమిక పాఠశాలలో 1965-66వ సంవత్సరపు "విద్యార్థి సంఘము" ఎన్నికలు శ్రీ కె. వర్మవేత్త ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన జరిగాయి తీరికింది కార్యనిర్వాహవర్గము ఎన్నుకొనబడినది:

అధ్యక్షుడు డి. అజయ్ (8వ తరగతి), కార్యదర్శి డి. చంద్రయ్య (7వ తరగతి), సహాయ కార్యదర్శి యం. కృష్ణయ్య (7వ తరగతి), కాలికలు ప్రతినిధులు యం. సుగుణమ్మ (8వ తరగతి) రామలింగమ్మ (7వ తరగతి), తరగతి ప్రతినిధులు: యస్. నరసింహారెడ్డి, పి శివకుమార్, పి. మహేందర్, ప్రభాకర్, పి. సురేష్, మహమ్మద్ అబ్దుల్ రహూఫ్, డి. చంద్రయ్య, బి. చంద్రయ్య.

ప్రభుత్వ ధనం అర్థిక వినియోగానికి బహుతరఫ్

న్యూఢిల్లీ, ఆగస్టు 28

కేంద్రవాణిజ్య శాఖకుచెందిన మార్కెటింగు ఇన్‌స్పెక్టర్ డైరెక్టర్ కార్యాలయములో అసిస్టెంట్‌గా ఉండిన ఎస్. ఎల్. బేడి 1956 నుంచి 1958 వరకు ఆ కార్యాలయంలో క్యాషియర్‌గా కాంట్రాక్టిలకంగా పనిచేసిన కాలములో రు. 15,667.07 ప్రభుత్వ ధనాన్ని అక్రమంగా వినియోగించుకుంటుగానూ ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేశారు.

ప్రేక్షకులకోర్కెపై

నేడే సా॥ 3.0 గం॥ నుండి ప్రారంభం

శ్రావ్యమైన సంగీతం కన్నులపండువైన నృత్యములతో నిండిన చిత్రం

అమర్ దీప్

తా: దేవానంద్, వైజయంతిమాల, పద్మిని, రాగిని, ఓంప్రకాష్, ప్రాణ్, జానీవాకర్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: సి. రామ్‌చంద్ర

మనోహర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-00, 9-30.

— ఆగర్ పిక్చర్స్ రిలీజ్.

26-8-65 గురువారం ఉ॥ 11-15 కు గొప్ప విడుదల

ఎ. జి. ఫిల్మ్స్:

* మహాభారత్ *

(ఈస్ట్‌మన్ కలర్)

తా: ప్రదీప్‌కుమార్, పద్మిని, దారాసింగ్, అభిభట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, తివారి, సప్రు, అరవింద్, రాజ్‌ప్రకాష్, జీవన్, రాజ్‌కుమార్, మారుతి, టైగర్ జోగేందర్ సింగ్, జానీవిస్కి, అనూప్‌కుమార్

దర్శకత్వం: బాబూభాయ్‌మిస్త్రీ

సంగీతం: చిత్రగుప్త

పాటలు: భరత్‌వ్యాస్

అశోక్ హైదరాబాద్

అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-15, 2-45, 6-15, 9-30.

నేడే అడ్వాన్సు బుకింగ్ ప్రారంభం

అశోక్: ఉ॥ 11-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 నుండి 8-00 వరకు

అలంకార్: ఆటలసమయములో

మరియు రీగల్—బారంగాబాద్

—విజయ రిలీజ్

ప్రసు నూతన రాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ప్రసు ప్రభుత్వ నూతన రాయబారి జాన్ ఫరాబెక్ ఈవేళ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు తన అధికార ప్రతాలు సమర్పించారు.

27-8-65 శుక్రవారం ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

ప్రముఖ ఖ్యాతి నార్జించిన దిలీప్ కుమార్

ప్రముఖ నటవర్గంలో మిన్నయైన నటుడు 1965 ఫిలిమ్‌ఫేర్ అవార్డుపొందిన ప్రముఖ నటుడు "లీడర్"లో అత్యుత్తమ నటనా కౌశలాన్ని చూపించి యున్నారు...

ఎస్. ముఖర్జీస్ ప్రొడక్షన్స్:

లీడర్

(టెక్నికలర్ ఫిల్మాలయా సోప్)

తా: వైజయంతిమాల, జయంత్, నజీర్ హుసేన్, మెల్లిన్ మరియు మోతిలాల్.

నిర్మాత: ఎస్. ముఖర్జి

దర్శకత్వం: రామ్ ముఖర్జి

సంగీతం: నౌషాద్

నౌరంగ్ & కమల్ హైద్రాబాద్

అజంతా & మనోహర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11.30, 2.45, 6.00, 9.30.

అడ్వాన్సు బుకింగ్:

నవరంగ్ కమల్ అజంతా

ఉ॥ 11-00 నుండి 1-00 గం.

సా॥ 4-00 నుండి 8-00 గం. వరకు

మరియు ప్రకాష్ - గుల్బర్గా

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

Edited Printed and published by N. Narothm Reddy M. A. Editor
Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad (A.P.)